

# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 236 | పేజీలు 14 | వెల 4/- | గురువారం 14 ఆగష్టు 2025




# గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా ఏపీ



ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా తీర్చిదిద్దేందుకు స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. టారిఫ్ భారం లేకుండా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు పునరుత్పాదక ఇంధనంపై దృష్టి సారించాలని, ఫైబర్ నెట్ లీజు వంటి ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. పంపిణీ నష్టాలు, కొనుగోలు వ్యయం తగ్గించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలన్నారు. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ ప్రాజెక్టులకు వేగం కల్పించాలని స్పష్టం చేశారు.

- విద్యుత్ రంగానికి స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు
- వ్యయం తగ్గించి, టారిఫ్ భారం లేకుండా విద్యుత్ సేవలు
- ఫైబర్ నెట్ లీజు ద్వారా రూ.7 వేల కోట్లు ఆదాయం
- సోలార్, విండ్ పవర్‌పై దృష్టి - విద్యుత్ కొనుగోళ్లపై నియంత్రణ
- పంపిణీ నష్టాలపై ఏఐ, సెన్సార్ టెక్నాలజీతో సమర్థత పెంపు
- ప్రతి నియోజకవర్గంలో 10 వేల సోలార్ రూఫ్ టాప్ టార్గెట్
- విద్యుత్ రంగంపై సీఎం సమీక్ష
- విద్యుత్ ఛార్జీల భారం తగ్గించేందుకు సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం

మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజలను నేరుగా కలుసుకున్నాను. వారి నుంచి పలు సమస్యలపై అర్జీలు స్వీకరించాను. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నాను. అర్జీల త్వరితగతిన పరిష్కారానికి కృషిచేస్తానని భరోసా ఇచ్చాను.







## భారీ వర్షాలు.. అప్రమత్తంగా ఉండండి

- వరద ప్రవాహాలపై తక్షణ స్పందనకు సూచనలు
- లోతట్టు ప్రాంతాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు
- ప్రతి చుక్కనీరు ప్రాణంగా చూడండి
- బుడమేరు-వెలగలేరు యూటీకి రూ.40 కోట్లు మంజూరు
- కాలువలు, చెరువుల గట్లను పటిష్టంగా నిలబెట్టాలి
- పట్టణాల్లో నీటి నిల్వ తొలగించేందుకు మున్సిపల్ యంత్రాంగం సిద్ధంగా ఉండాలి
- భూగర్భ జలాల రీచార్జ్‌కు పంచాయతీరాజ్, అటవీశాఖలతో సమన్వయం
- జిల్లా కలెక్టర్లు పూర్తి అప్రమత్తతతో స్పందించాలన్న సీఎం దిశానిర్దేశం

## సుపరిపాలన తొలి అడుగు విజయవంతం

- కోటి ఇళ్లను సందర్శించిన 1.08 లక్షల కార్యకర్తలు
- జియో ట్యాగింగ్‌తో పనితీరు పర్యవేక్షణ
- కార్యకర్తల కోసం రూ.20 కోట్లు ఇన్సూరెన్స్ పరిహారం
- 2029 రాష్ట్ర పునర్నిర్మాణానికి కూటమి లక్ష్యం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



## ప్రజాస్వామ్యాన్ని జీర్ణించుకోలేకపోతున్న జగన్ రెడ్డి

- సర్వేపలి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

- 30 ఏళ్ల తర్వాత జెడ్పీటీసీ ఎన్నికలకు స్పందన చూసి తట్టుకోలేకపోతున్న జగన్
- సీఎం చంద్రబాబు మీద వ్యక్తిగత వ్యాఖ్యలు - మితిమీరిన జగన్ మాటలు
- లిక్కర్ స్కామ్ కలవరంతో తట్టుకోలేని మానసిక స్థితిలో జగన్
- ప్రజాస్వామ్యం అంటే బాధ్యత అని గుర్తుపెట్టుకోవాలి: సోమిరెడ్డి ఘాటు వ్యాఖ్యలు



# గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా ఏపీ

- విద్యుత్ రంగానికి స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు
- వ్యయం తగ్గించి, టారిఫ్ భారం లేకుండా విద్యుత్ సేవలు
- ఫైబర్ నెట్ లీజు ద్వారా రూ.7 వేల కోట్లు ఆదాయం
- సోలార్, విండ్ పవర్‌పై దృష్టి - విద్యుత్ కొనుగోళ్లపై నియంత్రణ
- పంపిణీ నష్టాలపై ఏఐ, సెన్సార్ టెక్నాలజీతో సమర్థత పెంపు
- ప్రతి నియోజకవర్గంలో 10 వేల సోలార్ రూఫ్ టాప్ టార్గెట్
- విద్యుత్ రంగంపై సీఎం సమీక్ష
- విద్యుత్ ఛార్జీల భారం తగ్గించేందుకు సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం



**అమరావతి, ఆగస్టు 13(ఎల్లో సింగం):** గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా ఏపీని తీర్చిద్దిద్దేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకీ మారుతున్న డైనమిక్స్ కు అనుగుణంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు ఉండాలని సీఎం స్పష్టం చేశారు. బుధవారం సీఎం క్యాంపు కార్యాలయంలో విద్యుత్ సరఫరా పరిస్థితి, విద్యుత్ ప్రాజెక్టులు, పెట్టుబడులు, విద్యుత్ ఛార్జీల భారం తగ్గింపు తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎస్ కే.విజయానంద్, ఏపీ ట్రాన్స్ కో, జెన్ కో అధికారులు హాజరయ్యారు. ప్రస్తుతం పునరుత్పాదక విద్యుత్ వేగంగా విస్తరించి జన జీవనంలోకి వచ్చేసిందని.. ఇక భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదేనని సీఎం స్పష్టం చేశారు. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో వ్యయం ఎలా తగ్గించాలన్న అంశంపై అధ్యయనం చేసి ప్రజలకు ఆ ప్రయోజనాలను అందించాలని సీఎం పేర్కొన్నారు. వచ్చే రెండు మూడేళ్లలో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం మరో 8.9 శాతం మేర పెరిగే అవకాశముందన్న సీఎం అందుకు అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు చేసుకోవాలన్నారు. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి సాంకేతికతను వినియోగించి గ్రీన్ ఎనర్జీలో అతితక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేసే మార్గాలను అన్వేషించాలని అన్నారు. మరోవైపు రాష్ట్రంలోని వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం మోపేందుకు వీల్లేదని సీఎం అధికారులకు తేల్చి చెప్పారు. నాన్ టారిఫ్ ఆదాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. ప్రస్తుతం ఏపీ ట్రాన్స్ కో వేసిన ఫైబర్ ఆప్టిక్ నెట్వర్క్ ను లీజుకు ఇవ్వటం ద్వారా అదనపు ఆదాయాన్ని సాధించాలని సూచించారు. ఈ మార్గం ద్వారా దాదాపు రూ.7 వేల కోట్ల వరకూ ఆదాయం వచ్చే అవకాశముందని సీఎం అన్నారు.

### బహిరంగ మార్కెట్ లో విద్యుత్ కొనుగోళ్లు తగ్గించాలి

రాష్ట్రంలో 9 శాతంగా ఉన్న విద్యుత్ పంపిణీ నష్టాలు గణనీయంగా తగ్గాల్సి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వీటిని తగ్గించేందుకు ఫీడర్లను సమర్ధంగా నిర్వహించటంతో పాటు ఆయా కేటగిరీల వారిగా విభజించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉత్పత్తి అవుతున్న విద్యుత్ ను స్థానికంగానే వినియోగించుకునేలా చేయటం ద్వారా ట్రాన్స్ మిషన్ నష్టాలను తగ్గించుకునేందుకు ఆస్కారం ఉంటుందని సీఎం సూచించారు. ట్రాన్స్ మిషన్ లైన్లను ఆధునీకరించి సరైన నిర్వహణ చేపడితే పంపిణీ నష్టాలు గణనీయంగా తగ్గించుకోవచ్చని అన్నారు. గతంలో ఎనర్జీ ఆడిటింగ్ ద్వారా విద్యుత్ చౌర్యం, పంపిణీ నష్టాలను వెలుగులోకి తెచ్చామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విద్యుత్ ఆడిటింగ్ చేపట్టిన తర్వాతే ఉత్పత్తి, సరఫరా, పంపిణీలను సమర్ధంగా నిర్వహించగలిగామని వెల్లడించారు. ప్రస్తుతం విద్యుత్ వినియోగంపై లోతైన అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారు. అలాగే బహిరంగ మార్కెట్ లో విద్యుత్ కొనుగోళ్లను గణనీయంగా తగ్గించాలని సీఎం అధికారులకు సూచించారు. ప్రతీ యూనిట్ కొనుగోలు వ్యయాన్ని రూ.4.80 పైసలకు తగ్గించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎస్ విజయానంద్ ముఖ్యమంత్రికి వివరించారు. మరోవైపు సెన్సార్లు, డ్రోన్లు ఇతర సాంకేతిక పరికరాల సాయంతో ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితుల్ని అంచనా వేసి అవసరమైన మేరకు విద్యుత్ ఉత్పత్తిని పెంచుకునేందుకు ఆస్కారం ఉందని సీఎం స్పష్టం చేశారు. ఈ ఏడాది మార్చి- ఏప్రిల్ నెలల్లో విద్యుత్ వినియోగం 270 మిలియన్ యూనిట్ల వరకూ పెరిగిందని.. వ్యవసాయానికి కూడా విద్యుత్ వినియోగం పెరిగినట్టు అధికారులు సీఎంకు వివరించారు. ఈ ఏడాది సెప్టెంబరు నుంచి 2026 మార్చి నెలల మధ్య కూడా 12,700 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని అంచనా వేస్తున్నట్టు వెల్లడించారు. దీనిపై స్పందించిన సీఎం విద్యుత్ డిమాండ్ కు తగినట్టుగా ఉత్పత్తి పెంచుకోవాలని ఆదేశించారు. కొనుగోళ్లను తగ్గించేందుకు పవర్ స్వాపింగ్ లాంటి విధానాలను అనుసరించాలని సూచించారు.

### విద్యుత్ ఉత్పత్తి వ్యయం తగ్గాలి

విద్యుత్ ఉత్పత్తి వ్యయం పై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు అవకాశమున్న ప్రాంతాలను అన్వేషించాలని సూచించారు. విండ్ పొటెన్షియల్ ఉన్న ప్రాంతాల్లో ఆయా ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తే పెద్ద మొత్తంలో విద్యుత్ ఉత్పత్తి సాధ్యమని తద్వారా వ్యయాన్ని తగ్గించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుతం థర్మల్ విద్యుత్ ప్రతీ యూనిట్ కు రూ.5-6 మేర వ్యయం అవుతోందని.. పవన విద్యుత్ కేవలం రూ4.6 కే యూనిట్ ఉత్పత్తి అవుతోందని అన్నారు. ఏపీలో 65 గిగావాట్ల పవన విద్యుత్ ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని అన్నారు. అటు పంప్డ్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు రాయలసీమలో విస్తృత అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో 2024 జూన్ నుంచి ఇప్పటి వరకూ రూ.3.19 లక్షల కోట్ల ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యాయని అధికారులు వివరించారు.

### సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టు వేగవంతం కావాలి


రాష్ట్రంలో పీఎం- సూర్యఘర్ సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టు ప్రస్తుత పురోగతిపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఎస్సీ, ఎస్టీ బీసీలతో పాటు ఇతర వర్గాలకు సోలార్ రూఫ్ టాప్ కింద ఎన్ని యూనిట్లు ఏర్పాటు చేశారన్న అంశాన్ని ఎప్పటికప్పుడు తెలియచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ పురోగతిపై ప్రతీ నెలా తానే స్వయంగా సమీక్షిస్తానని తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలో కనీసం 10 వేల ఇళ్లకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టామని, దీనికి అనుగుణంగా కార్యాచరణ చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడా వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. అన్ని విద్యుత్ సంస్థలు అందించే పౌర సేవల్ని వాట్సప్ మన మిత్ర ద్వారా అందించాలని పేర్కొన్నారు. ఏపీ జెన్కో థర్మల్ యూనిట్లకు అవసరమైన బొగ్గు సేకరణలోనూ కేంద్ర నుంచి సహకారం కోరాలని సూచించారు. మరోవైపు విద్యుత్ ప్రమాదాలు, లో వోల్టేజి సమస్యలు, లీకేజీలు రాకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలని స్పష్టం చేశారు. పాత పడిన విద్యుత్ లైన్లను కూడా ఏఐ ద్వారా విశ్లేషించి వాటిని మార్చాలని సీఎం సూచించారు. దీని కోసం ప్రిడిక్టివ్ మెయింటెనెన్స్ సాంకేతికతను ఉపయోగించాలని సీఎం పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా జరగాలని ముఖ్యమంత్రి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.











ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చి సమస్యలు విన్నవించుకున్న వారి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

# భారీ వర్షాలు.. అప్రమత్తంగా ఉండండి

**- వర్షాలపై సీఎం చంద్రబాబు అత్యవసర సమీక్ష**

- **వరద ప్రవాహాలపై తక్షణ స్పందనకు సూచనలు**
- **లోతట్టు ప్రాంతాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు**
- **ప్రతి చుక్కనీరు ప్రాణంగా చూడండి**
- **బుడమేరు-వెలగలేరు యూటీకి రూ.40 కోట్లు మంజూరు**
- **కాలువలు, చెరువుల గట్లను పటిష్టంగా నిలబెట్టాలి**
- **పట్టణాల్లో నీటి నిల్వ తొలగించేందుకు మున్సిపల్ యంత్రాంగం సిద్ధంగా ఉండాలి**
- **భూగర్భ జలాల రీచార్జ్‌కు పంచాయతీరాజ్, అటవీశాఖలతో సమన్వయం**
- **జిల్లా కలెక్టర్లు పూర్తి అప్రమత్తతతో స్పందించాలన్న సీఎం దిశానిర్దేశం**



**అమరావతి, ఆగస్టు 13(ఎల్లో సింగం):**
రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. బుధవారం సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమీక్షకు మంత్రులు వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, సీఎస్ విజయానంద్ తదితరులు హాజరయ్యారు. విపత్తు నిర్వహణ, వ్యవసాయం, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు కూడా ఈ అత్యవసర సమీక్షలో పాల్గొన్నారు. వాతావరణ శాఖ సూచనల మేరకు రాగల రెండు మూడు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అప్రమత్తత చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో వాగులు వంకల నుంచి వచ్చే ఆకస్మిక వరద ప్రవాహాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ దిగువన ఉన్న ప్రాంతాలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం కృష్ణా నదిలో రేపటికల్లా 5 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చే అవకాశం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ నుంచి 3.09 లక్షల క్యూసెక్కుల నీరు 35 గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నామని తెలిపారు. కాలువలకు 5 వేల క్యూసెక్కుల మేర నీరు విడిచిపెట్టినట్టు అధికారులు సీఎంకు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం ప్రకాశం బ్యారేజికి దిగువన ఉన్న ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేయాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. మరోవైపు ఎగువన నాగార్జునసాగర్, పులిచింతల గేట్లను కూడా ఎత్తినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో రోడ్లు, లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన నీటిని తక్షణం తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.

### వరద నీటిని సద్వినియోగం చేయండి

ఎగువ నుంచి వస్తున్న నీటిని సద్వినియోగం చేసుకునేలా రోజుకు నాలుగు టీఎంసీల చొప్పున తరలించి సోమశిల, కండలేరు ప్రాజెక్టులను నింపాలని సీఎం ఆదేశించారు. వరద నీటిని వృధాగా సముద్రంలోకి పోనీయకుండా సద్వినియోగం చేసుకునేలా సమర్ధ నీటి నిర్వహణ చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. మైలవరం సహా ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షం బుడమేరు, వెలగలేరులకు పెద్ద ఎత్తున వస్తోందని.. ఈ నీరు కృష్ణా నదిలోకి డిశ్చార్జి చేస్తున్నట్టు తెలిపారు. బుడమేరు డైవర్షన్ ఛానల్ పనులు కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్టు వివరించారు. వరద నిర్వహణా పనుల్లో భాగంగా రూ.40 కోట్లతో బుడమేరు- వెలగలేరు యూటీ నిర్మాణాన్ని చేపట్టేందుకు ముఖ్యమంత్రి అనుమతి మంజూరు చేశారు.

### గండ్లు పడకుండా గట్లు పటిష్ట పర్చాలి

మరోవైపు భారీవర్షం కారణంగా కొండవీటి వాగు, పాల వాగులకు వస్తున్న నీటిని కృష్ణా నదిలోకి నాలుగు పంపుల ద్వారా నీటిని ఎత్తి పోస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.
వర్షకాల సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాలువల్లో నీటి ప్రవాహాలు సక్రమంగా వెళ్లేందుకు వీలుగా గుర్రపు డెక్క, తూడును తొలగించాలని ముఖ్యమంత్రి జలవనరులశాఖ అధికారులను ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. అలాగే కాలువలు, చెరువులకు గండ్లు పడకుండా గట్లను పటిష్టం చేయాలని సీఎం సూచించారు.
జిల్లాల్లో వర్షాల పరిస్థితిపై ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లు కూడా అప్రమత్తంగా ఉండి రైతులకు తక్షణ సమాచారం ఇవ్వాలని సీఎం ఆదేశించారు.
భారీ వర్షాల నేపథ్యంలో భూగర్భ జలాలను రీఛార్జి చేసేలా నిర్మాణాలను చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. పంచాయతీరాజ్, అటవీశాఖ అధికారులు ఆయా ట్రెంచ్ లను ఎక్కడెక్కడ చేపట్టాలో ప్రణాళిక చేసుకోవాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఈ ట్రెంచ్ లను తవ్వేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

## రేపు స్త్రీ శక్తి పథకానికి సీఎం శ్రీకారం

**- మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణానికి శుభారంభం**
**- సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత, ఏర్పాట్లు**
**- ట్రాఫిక్, శానిటేషన్, నీటి సౌకర్యాలపై దృష్టి**
**- ఎస్. ఇలక్కియ, ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్**

**విజయవాడ, ఆగస్టు 13(ఎల్లో సింగం):**
మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామనే హామీ మేరకు కూటమి ప్రభుత్వం రేపు స్త్రీ శక్తి పథకాన్ని సీఎం చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ పథకాన్ని సీఎం చంద్రబాబు 15న సాయంత్రం పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ సిటీ టెర్మినల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను బుధవారం ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులతో జరిపిన సమీక్షలో గౌరవ ముఖ్యమంత్రి ప్రాంగణానికి వచ్చే ఏరియాలో ఏవిధమైన ట్రాఫిక్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులకు సూచిస్తూ, వారు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు.
కార్యక్రమం జరిగే ప్రాంతంలో తీసుకోవాల్సిన పోలీసు బందోబస్తు చర్యలను ఉన్నతాధికారులతో చర్చించారు. వేలమంది పండిట్ నెహ్రూ బస్సు స్టేషన్ లోని సిటీ టెర్మినల్‌కు వస్తారని వారికి కావలసిన త్రాగు నీరు, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. సాధారణ ప్రజలకు ఏవిధమైన అడ్డంకులు కలగకూడదన్న సీఎం ఆకాంక్ష మేరకు చర్యలు చేపట్టాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. నగరంలో ట్రాఫిక్ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని, బస్సులకు ఏవిధమైన అంతరాయం కలగకుండా సజావుగా ప్రయాణించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీఎం పర్యటన పూర్తి అయ్యే వరకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యంగా అందరు మహిళలే వస్తున్నందున్న దానికి తగ్గ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ శానిటేషన్ అధికారులకు సూచించారు. సమీక్ష అనంతరం వేదిక వద్ద చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. అంతేకాకుండా పబ్లిక్ గ్యాలరీ తదితరమైన ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. సీఎం వచ్చే ప్రదేశం, వెళ్లే ప్రదేశాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. అంతేకాకుండా సీఎం ప్రారంభించే బస్సులు ఉంచే ప్రదేశాన్ని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ కేజీవీ సరిత, డీసీపీ (ఐఎస్ డబ్లూ) ఎస్వీడీ ప్రసాద్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఎమ్.వై. దానం, ఆర్టీసీ ఈడీ జీ. విజయ రత్నం, అసిస్టెంట్ డైరెక్టర్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ నాన్ క్యాడర్ ఎస్పీ టి. శోభా మంజరి, ఏసీపీ సౌత్ (లా అండ్ ఆర్డర్) డి. పవన్ కుమార్, ఆర్ అండ్ బీ డీఈ శశిభూషణ్, సెంట్రల్ ఎమ్మార్వో వెంకట్రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని జీర్ణించుకోలేకపోతున్న జగన్ రెడ్డి

**- సర్వేపలి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**

- **పులివెందులలో జెడ్పీటీసీ ఎన్నికలు కూడా జగన్‌కు భయమేనట**
- **30 ఏళ్ల తర్వాత జెడ్పీటీసీ ఎన్నికలకు స్పందన చూసి తట్టుకోలేకపోతున్న జగన్**
- **సీఎం చంద్రబాబు మీద వ్యక్తిగత వ్యాఖ్యలు - మితిమీరిన జగన్ మాటలు**
- **లిక్కర్ స్కామ్ కలవరంతో తట్టుకోలేని మానసిక స్థితిలో జగన్**
- **ప్రజాస్వామ్యం అంటే బాధ్యత అని గుర్తుపెట్టుకోవాలి: సోమిరెడ్డి ఘాటు వ్యాఖ్యలు**



**నెల్లూరు, ఆగస్టు 13(ఎల్లో సింగం):**
పులివెందులలో ప్రజాస్వామ్యం పునరుద్ధరణ జగన్ రెడ్డికి అసహనంగా మారిందని, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 30 ఏళ్ల తర్వాత పులివెందులలో జెడ్పీటీసీ ఎన్నికలు ప్రజాస్వామ్యపద్ధతిలో జరగడం జగన్‌కు జీర్ణించలేని విషయమైందని, అందుకే ఆయన నోటికి మితి లేకుండా చంద్రబాబు నాయుడుపై వ్యక్తిగత స్థాయిలో దూషణలకు దిగుతున్నారని సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఎన్నికలు జరుగుతున్నాయంటే ఇవే మీకు చివరి ఎన్నికలని, నరకానికి పోతారని మాట్లాడటం ప్రజాస్వామ్యానికి అపచారం అని చెప్పారు.
చంద్రబాబు వయస్సు గురించి వ్యాఖ్యలు చేయడమే జగన్ దౌర్భాగ్యమని సోమిరెడ్డి విమర్శించారు. వంగి కొబ్బరికాయ కొట్టలేని జగన్ రెడ్డి, రాష్ట్రాన్ని నిర్మించిన నేత గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. రాముడు, కృష్ణుడు ఇంట్లో కూర్చొని జపం చేయలేదన్నట్టు చంద్రబాబు కూడా ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న నేత అని కొనియాడారు. "రోజులో 12 గంటలు పని చేసే శక్తి చంద్రబాబు నాయుడికి మాత్రమే ఉంది. ఆయన తపన రాష్ట్ర అభివృద్ధే," అన్నారు సోమిరెడ్డి.
ఇంటర్నేషనల్ లిక్కర్ స్కామ్‌లో సిట్ వెలికితీస్తున్న నిజాలతో జగన్ రెడ్డి మానసికంగా గందరగోళానికి గురవుతూ నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆరోపించారు. "రాజకీయాల్లోకి రావాలంటే నాయన చనిపోవాలి, సీఎం కావాలంటే చిన్నాయన హత్యకు గురవ్వాలి – ఇదే జగన్ రాజకీయ ధోరణి," అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.
వైసీపీ పాలనలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని అణిచివేసిన జగన్, ఇప్పుడు ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేస్తున్న దృశ్యాన్ని తట్టుకోలేకపోతున్నారని తెలిపారు.
"ఇకనైనా వళ్లు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి. లేకపోతే ప్రజల తీర్పును అనుభవించక తప్పదు," అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హెచ్చరించారు.

# సుపరిపాలన తొలి అడుగు విజయవంతం

- ❑ కోటి ఇళ్లను సందర్శించిన 1.08 లక్షల కార్యకర్తలు
- ❑ జియో ట్యాగింగ్‌తో పనితీరు పర్యవేక్షణ
- ❑ ప్రజల అభిప్రాయం: ప్రజాస్వామ్య స్వేచ్ఛ పునరాగమనంపై సంతోషం
- ❑ సూపర్ సిక్స్ హామీలలో 70% అమలు - ఉచిత బస్సుతో మరింత ముందుకు
- ❑ కార్యకర్తల కోసం రూ.20 కోట్లు ఇన్సూరెన్స్ పరిహారం
- ❑ 6 లక్షల ఫిర్యాదులకు స్పందించిన ప్రభుత్వం - పీజీఆర్ పర్యవేక్షణ
- ❑ 2029 రాష్ట్ర పునర్నిర్మాణానికి కూటమి లక్ష్యం
- ❑ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



**మంగళగిరి, ఆగష్టు 13(ఎల్లో సింగం):**
టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు అమలైన సుపారిపాలన తొలి అడుగు కార్యక్రమంపై రాష్ట్ర వ్యాప్తంగా సమీక్ష జరిగిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా నేడు మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమం గత 40 రోజులలో 1.08 లక్షల మంది కార్యకర్తల ద్వారా కోటి 20 లక్షల ఇళ్లను సందర్శించింది. ఈ కార్యక్రమం ద్వారా ఏడాది కాలంలో ప్రజలు పొందిన లబ్ధి, ప్రభుత్వ పాలనపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజలు ప్రశాంతమైన పాలన సాగుతోందని సంతోషం వ్యక్తం చేశారు.టెక్నాలజీని ఉపయోగించి జియో ట్యాగింగ్ ద్వారా ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. దీనివల్ల కార్యకర్తల పనితీరును సమర్థవంతంగా అంచనా వేయగలిగారు. ప్రజలు గత ప్రభుత్వ పాలనలో ఎదుర్కొన్న ఇబ్బందులు, వాలంటీర్ల ద్వారా జరిగిన అరాచకాలు, ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘన వంటి అంశాలను తెలిపారు. ఇప్పుడు స్వేచ్ఛగా మాట్లాడే హక్కు ఉందని, నిజమైన ప్రజాస్వామ్యంలో ఉన్నామని ప్రజలు తెలిపారు.

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో 70 శాతం ఇప్పటికే అమలు చేసింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించడంతో ఇది 90 శాతానికి చేరుకుంటుంది. పెన్షన్ రూ. 1000 పెంచి, ప్రతినెలా ఒకటో తేదీన పంపిణీ చేయడంపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు.

గత ప్రభుత్వ హయాంలో సంక్షేమంపై మాత్రమే దృష్టి పెట్టి, అభివృద్ధిని విస్మరించారని, కానీ తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా చూస్తుందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటనల ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు, కంపెనీలు వస్తున్నాయని తెలిపారు.

పార్టీ కష్టకాలంలో నిలబడిన వారికి నామినేటెడ్ పదవులు (ఏఎంసీలు, దేవాలయాల కమిటీలు వంటివి) పదవులు ఇచ్చాం. ఇది కేవలం సిఫార్సుల ఆధారంగా కాకుండా, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన వారిని గుర్తించి ఇచ్చామన్నార. పార్టీ సభ్యత్వంలో ఉన్న ఇన్సూరెన్స్ ద్వారా ప్రమాదవశాత్తు మరణించిన 400 మంది కార్యకర్తల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల చొప్పున ఇప్పటివరకు రూ. 20 కోట్లు అందజేశారు. దేశంలో ఏ పార్టీ ఇవ్వని ఇన్సూరెన్స్ తమ పార్టీ కార్యకర్తలకు అందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో కూడా కార్యకర్తలకు అండగా ఉంటామని, 2029 లక్ష్యంగా రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయడానికి అందరూ కష్టపడాలని పిలుపునిచ్చారు. ప్రతి ఎమ్మెల్యే శుక్ర, శనివారాలలో నియోజకవర్గాల్లో అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. ప్రజల నుంచి వచ్చిన అన్ని ఫిర్యాదులను (గ్రీవెన్స్) పీజీఆర్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి పర్యవేక్షిస్తున్నారు. గత పది నెలల్లో వచ్చిన 6 లక్షల ఫిర్యాదులలో ఎక్కువ భాగం రెవెన్యూ సమస్యలే. నారా లోకేష్ గారు గ్రీవెన్స్ పరిష్కార వ్యవస్థను మరింత మెరుగుపరచడానికి చర్యలు తీసుకొంటున్నారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఈ ఏడాది రూ. 400 కోట్లు విడుదల చేశామని, గత ప్రభుత్వ హయాంలో ఇది రూ. 50 కోట్లు కూడా దాటలేదని చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి తాము ఎప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు.

# పులివెందులలో ప్రజాస్వామ్యానికి తిరుగులేదు

## - జగన్‌కి తట్టుకోలేని ఓటమి భయం



- **- పోలీసులపై వైసీపీ నేతల దూషణలు.. ఈసీకి టీడీపీ ఫిర్యాదు**
- **- 30 ఏళ్లలో తొలిసారి స్వేచ్ఛాయుత ఎన్నికలు.. ప్రజల విజయం**
- **- చంద్రబాబు పాలనలో నిజమైన ప్రజాస్వామ్యం అనుభవంలోకి**
- **- జగన్ వ్యాఖ్యలు అసహనాన్ని సూచిస్తున్నాయి: టీడీపీ ఘాటు స్పందన**

**అమరావతి, ఆగష్టు 13(ఎల్లో సింగం):**
ఒంటిమిట్ట, పులివెందుల జెడ్పీటీసీ ఉపఎన్నికల్లో వైసీపీ నేతలు అరాచకానికి పాల్పడ్డారని, సక్రమంగా విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులపై బెదిరింపులు, వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డారని, కావున వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, మాజీ మంత్రి దేవినేని ఉమా, మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ఎమ్మెల్యే బోడె ప్రసాద్, APEWIDC ఛైర్మన్ కుప్పం రాజశేఖర్ కోరారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు.

### ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగితే జగన్ రెడ్డి సహించలేకపోతున్నాడు: వర్ల రామయ్య

"ఐదేళ్ల రాక్షస, అరాచక, రాజ్యాంగ వ్యతిరేక, ప్రజాస్వామ్య వైరుధ్య పరిపాలన, ఆశ్రిత పక్షపాతం, బందు ప్రీతి అవినీతితో కొట్టుమిట్టాడిన జగన్ రెడ్డి పాలన అంతలోనే విస్మరించింది. గత 15 నెలలుగా ప్రజాస్వామ్య పాలనను అందిస్తున్న చంద్రబాబు గారెని విమర్శించడం దొంగే దొంగ దొంగ అన్నట్లు ఉంది. తన ఐదేళ్ల పాలన నిరంకుశత్వం, పోలీస్ పాలన చేసి ఈరోజు ఒంటిమిట్ట, పులివెందుల జెడ్పీటీసీ ఉపఎన్నికల్లో తమ విధులు సక్రమంగా నిర్వర్తిస్తున్న పోలీసులపై వైసీపీ నేతలు అభాండాలు వేస్తున్నారు. తన పాలనలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు వేయడానికి కూడా ప్రత్యర్థులకు అవకాశం ఇవ్వని సంఘటనలు జగన్ ఒకసారి గుర్తు చేసుకోవాలి. నామినేషన్లు చించివేసిన సంఘటనను జగన్ రెడ్డి మర్చిపోవడం మంచిది కాదు. నామినేషన్ వేస్తారేమోనని అభ్యర్థుల ఇళ్లలో సారా సీసాలు పెట్టి అక్రమ అరెస్టులు చేయించిన విషయం మరిచిపోతే ఎలా జగన్ రెడ్డి? మీ ఐదేళ్ల పాలన పోలీసులతో రాజ్యాంగంపై ముంద్రపడిన విషయం మరిచారా? గత మూడు దశాబ్దాలుగా ఓటు హక్కు వినియోగించుకోని పులివెందుల, ఒంటిమిట్ట ఓటర్లు ఈ రోజు స్వేచ్ఛగా, ధైర్యంగా ఓటేయడం చంద్రబాబు ప్రజాస్వామ్య పాలనకు నిదర్శనం. గతంలోలా రిగ్గింగ్‌లు, బూత్ స్వాధీనం చేసుకోవడాలు, దొంగ ఓట్లు వేయడాలు లేవు. అంతా ప్రజాస్వామ్యయుతంగా జరిగిన దాన్ని తప్పుబట్టడం జగన్ ఫ్యాక్షన్ మనస్తత్వానికి అద్దం పడుతుంది. పోలీసు అధికారులను వ్యక్తిగతంగా దూషించడం తగదు. ఆ పోలీస్ అధికార్ని కోస్తే కడపకు సరిపోతాడని కించపరచడం చట్టరీత్య నేరం. పోలీసులు చట్టబద్ధంగా అరెస్ట్ చేసిన ఎంపి అవినాష్ రెడ్డి, పోలీసుల నుంచి తప్పించుకొని పారిపోవడం కూడా నేరమే. ఎన్నికలైన తర్వాత మంత్రిని లేకుండా చేస్తానని ఒంటిమిట్ట వైసీపీ అభ్యర్థి అనడం నేరమే. వీటన్నిటి పరిగణించి పోలీస్ అధికారులపై బెదిరింపులకు పాల్పడ్డ జగన్, అతని ముఠాపై వెంటనే చర్యలు తీసుకోవాలి" అని ఈసీని కోరినట్లు తెలిపారు.

### అసలైన రాక్షస పాలనకు నిర్వచనం జగన్ రెడ్డి పాలనే: పంచుమర్తి అనురాధ

"14 సంవత్సరాలకుపైగా ప్రజలకు సేవలందించిన చంద్రబాబుపై జగన్ రెడ్డి దుర్భాషలాడడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. 31 క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న మీరే అసలైన డెకాయిట్స్. వృద్ధులకు రూ.3 వేల హామీ ఇచ్చి అమలు చేయలేదు. చంద్రబాబు రూ.4 వేల పెన్షన్ అందిస్తున్నారు. అమ్మఒడి పేరుతో మోసం చేసిన మీరు, 67 లక్షల విద్యార్థులకు సాయం చేసిన 'తల్లికి వందనం' పథకాన్ని విమర్శించడం హాస్యాస్పదం. మూడు రాజధానుల పేరిట రాజధానిని నాశనం చేసి, అమరావతిని అభివృద్ధి చేస్తున్న నాయకుడిని తప్పుబట్టడం విచిత్రం. పోలవరం 72% పూర్తి అయినా వెనక్కి నెట్టారు. 2027లో పూర్తి చేయాలని చంద్రబాబు కృషి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేసి 500కి పైగా గ్రామాలకు నీళ్లు అందించే పనిని రాక్షస పాలన అంటారా? బీసీలపై దాడులు చేసిన మీ పాలనకు విరుద్ధంగా, వారికి పదవులు, సంక్షేమం కల్పిస్తున్న చంద్రబాబుపై విమర్శలు మీకు తగవు. ఎన్నికల ముందు తప్పుడు, మార్ఫింగ్ ఫోటోలు చూపడం అసత్య ప్రచారం చేశారు. మార్ఫింగ్ వెనకున్న నిజానిజాలను త్వరలో బయట పెడతాం" అని హెచ్చరించారు.



*మంగళగిరి: మంత్రి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి బుధవారం మంగళగిరి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సందర్శించారు. ఆమె ముందుగా లక్ష్మీ శారీస్ అండ్ డ్రెస్ మెటీరియల్స్ షోరూమ్‌ను ప్రారంభించారు. కాజ గ్రామంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని, ఎస్ఎల్ఎన్ కాలనీలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పార్క్‌ను, దేవస్థానంలో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్‌ను, ఉచిత ఎలక్ట్రిక్ బస్సు సేవలను పరిశీలించారు. అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామని ఆమె తెలిపారు.*

### అసెంబ్లీకి వెళ్ళాలంటే జగన్‌కు భయం: దేవినేని ఉమా

"ఎమ్మెల్సీ, మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ జెడ్పీటీసీ ఎన్నికల ప్రాంతంలో ప్రచారం నిర్వహించి వచ్చారు. అక్కడి ప్రజలు మూడు దశాబ్దాల తర్వాత ఓటు వేయడానికి అవకాశం దొరికిందని ఆనందం వ్యక్తం చేశారని చెప్పారు. గత 30 ఏళ్లు తండ్రికొడుకుల పరిపాలనలో పులివెందుల, కడప జిల్లాల్లో ప్రజాస్వామ్యం నశించిందని మేము ఎన్నో సార్లు చెప్పాం. అయినా జగన్ రెడ్డి ఇవాళ ప్రజాస్వామ్యం గురించి ఉపన్యాసాలు ఇస్తున్నారు. 2020 ఎంపీటీసీ ఎన్నికల్లో 9,696 స్థానాల్లో 2,362 ఏకగ్రీవం చేయగా, జెడ్పీటీసీ 652 స్థానాల్లో 126 స్థానాలకు నామినేషన్లు పడకుండా చేశారు. ఈసారి 11 నామినేషన్లు వచ్చి, రెండు స్థానాల్లో ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. రక్తపాతం లేకుండా ఎన్నికలు జరిగాక, రీపోలింగ్ కోసం అభ్యర్థులను తాడేపల్లి ప్యాలెస్‌కి తీసుకెళ్లడం ఎందుకు? శాసనసభకు రావడానికి జగన్ రెడ్డికి ధైర్యం లేదు. ప్రజల ముందుకు రావడానికి సాహసం చేయలేకపోతున్నాడు. ఒకప్పుడు ఉమేష్ చంద్ర ఎస్పీగా ఉన్నప్పుడు కూడా ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. ఇప్పుడు డీఐజి కోయా ప్రవీణ్ అద్భుతంగా ఎన్నికలు నిర్వహించగా, ఆయనపై జగన్ విమర్శలు తగవని అన్నారు. మంచిని తెలియజేసే ఛానెల్స్ ను పచ్చ మీడియా అని ముద్ర వేసి దుష్ప్రచారాలు చేసే బులుగు మీడియా గురించి ఎందుకు మాట్లాడవు జగన్ రెడ్డి? రేపటి ఫలితాల్లో పరాభవం ఖాయం అని ముందుగానే తెలుసుకొని ఇవాళ ప్రెస్ మీట్లు పెట్టావు. వివేకానంద రెడ్డి హత్యకేసులో చెల్లి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని జగన్, కోర్టులకు వెళ్లడానికి కూడా భయపడుతున్నారు. పోలీసులపై చేసిన బాడీ షేమింగ్ వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ వెంటనే కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలి. పులివెందుల ఎంపీ అవినాష్ రెడ్డి అరెస్టు తప్పించుకుని పార్టీ కార్యాలయంలో కూర్చోవడం చట్టవిరుద్ధం" అని అన్నారు. పులివెందుల, కడప ప్రజలు రేపు టీడీపీ అభ్యర్థులను రెండు జెడ్పీటీసీ స్థానాల్లో గెలిపిస్తారని దేవినేని ఉమా విశ్వాసం వ్యక్తం చేశారు.

### జగన్ మానసిక స్థితి బాగోలేదు: ఎమ్మెల్యే బోడె ప్రసాద్

ఈ రోజు జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు, దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా అనిపించాయి. అధికారంలో ఉన్నప్పుడు ఆయన ప్రవర్తన పూర్తిగా ఉన్మాద స్థాయికి చేరింది. ప్రజాప్రతినిధులపై ఇష్టం వచ్చినట్లు దాడులు చేయడం, ఎవరినీ పట్టించుకోకపోవడం స్పష్టంగా కనిపించింది. ఇప్పుడు అధికారంలో లేని సమయంలో కూడా అదే అహంకారంతో అధికారులను దూషించడం, ముఖ్యమంత్రిని అవమానించడం ఆయన మానసిక స్థితి ఎంత దిగజారిందో చూపిస్తుంది. మళ్లీ అధికారంలోకి వస్తే, తన ఇష్టం వచ్చినట్లు హింసాత్మక చర్యలకు కూడా వెనుకాడరని, ఆయన మాటలే సూచిస్తున్నాయి. ఈరోజు కేంద్ర ఎన్నికల సంఘం వైసీపీ పార్టీకి ఉన్న గుర్తింపును శాశ్వతంగా రద్దు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం. జగన్ మోహన్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకుని, వైసీపీని మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయకుండా శాశ్వతంగా బహిష్కరించాలి" అని అన్నారు. ఈసీని కలిసిన వారిలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కోడూరు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచేలా కార్యక్రమాలు చేద్దాం

**- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు**

**- సారంగధర మెట్టపై కల్యాణ మండపం నిర్మాణం**

**- కల్యాణ మండపం కోసం రూ. 2.50 లక్షలు ఎమ్మెల్యే ఆదిరెడ్డి... రూ. 9 లక్షలు ఆలయ ఛైర్మన్ సాయి విరాళాలు**

రాజమహేంద్రవరం :ఎల్లో సింగం ప్రతినిధి :
మనం చేసే పనులు, కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోయేలా ఉండాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పిలుపునిచ్చారు. సారంగధర మెట్టపై ఉన్న శ్రీ సారంగధేశ్వరస్వామి ఆలయానికి నూతనంగా నియమించినబడిన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవం బుధవారం జరిగింది. ఛైర్మన్ గా కెవీడీఎస్సీవి చౌదరి, డైరెక్టర్లుగా కొలచన వెంకట సూర్య నారాయణ, అజ్జరపు శ్యామలాదేవి, సూరంపూడి అప్పాజీ, పొన్నమాటి నాగమణి, డేగల మరియ్య, రేలంగి నాగేశ్వరరావు, కుమారి శాంతకుమారి, నూకల అచ్యుతరామయ్య, ప్రమాణస్వీకారం చేశారు. వారితో ఆలయ ఈఓ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక ప్రజలు వారి శుభకార్యాలు చేసుకునేందుకు వీలుగా ఒక కల్యాణ మండపాన్ని నిర్మించనున్నామని తెలిపారు. అందుకోసం తాము తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ నుంచి రూ. 2.50 లక్షలు ఇవ్వనున్నట్టు తెలిపారు. అలాగే సారంగదేశ్వర స్వామి ఆలయానికి నూతనంగా ఛైర్మన్ గా నియమితులైన సాయి కుటుంబం రూ. 9 లక్షలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాగా కూటమి అధికారంలోకి రావడాన్ని కృషి చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. రాజమండ్రి టీడీపీకి బలమైన నియోజకవర్గమన్నారు గతంలో ఎన్నడూ రాని మెజార్టీ వచ్చిందన్నారు. కూటమి విజయం కోసం కృషి చేసిన అందరికి న్యాయం చేయడం జరుగుతుందన్నారు. గతంలో మాదిరిగా కాకుండా ఎండోమెంట్ కమిటీలను ముందుగానే వేయడం జరుగుతోందన్నారు. ఆలయ పరిరక్షణకు కృషి చేస్తూ భక్తులకు మంచి సేవలు అందించాలని ఆలయ నూతన కమిటీ సభ్యులకు సూచించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నగరంలో గంజాయి, బ్లేడ్ లను బ్యాచ్ లను నియంత్రించినట్టు తెలిపారు. దేవాదాయ స్థలాల్లో ఉన్న వారికి ప్రభుత్వం త్వరలోనే తీపి స్థలాల్లో ఉన్న వారికి ప్రభుత్వం త్వరలోనే తీపి కబురు చెప్పనుందన్నారు. నగరంలో అన్ని సమస్యలు తీరుస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, జనసేన పార్టీ నగర అధ్యక్షులు వై శ్రీను మాట్లాడుతూ వైకాపా రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రాజమహేంద్రవరంలోనే ముందుగా దేవాలయాలకు కమిటీలు చేయడం జరుగుతోందని, ఆలయాల పవిత్రతను కాపాడాల ఆయా కమిటీలకు పిలుపునిచ్చారు. నగర టీడీపీ అధ్యక్షులు మజ్జి రాంబాబు అధ్యక్షతన, 47వ డివిజన్ టీడీపీ ఇంచార్జ్ బేసరి చిన్ని పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దొండపాటి సత్యంబాబు, వర్రే శ్రీనివాసరావు, యిన్నమూరి దీపు, నల్లం శ్రీను, ఉప్పులూరి జానకి రామయ్య, మరుకుర్తి రవి యాదవ్, శెట్టి జగదీష్, జామి సత్యనారాయణ, నిమ్మలపూడి గోవింద్, మొకమాటి సత్యనారాయణ, దాస్యం ప్రసాద్, తురకల నిర్మల, పిల్లి శ్యామ్, కందికొండ అనంత్, కానేటి కృపామణి, సలాది ఆనంద్, బొర్రా చిన్ని, కవులూరి వెంకట రావు, చింతపల్లి నాని, మళ్ల వెంకట రాజు, గుదే రఘు నరేష్, దుత్తరపు గంగాధర్, చాపల చిన్న రాజు, కానేటి ప్రభు దాస్, మదినా సాహెబ్, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం లో పాల్గొన్న రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ

## ముఖ్య అతిథిగా డి.సి.సి అధ్యక్షులు పాదేం వీరయ్య

భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 13 ఎల్లో సింగం ప్రతినిధి :
ప్రత్యేక అతిథిగా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జాతీయ కార్యనిర్వాహకులు,ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర రాజీపీర్స్ కో ఆర్డినేటర్ శ్రీ గంటా వినయ్ పాల్గొన్నారులితెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశానుసారం ఏర్పాట్ చేయడం జరిగింది
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పట్టణ పరిధి పద్మశాలి ఫంక్షన్ హాల్ నందు డి.సి.సి అధ్యక్షులు రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ ఛైర్మెన్ పాదేం వీరయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రత్యేక అతిథిగా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జాతీయ నిర్వాహకులు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర రాజీపీర్స్ కోఆర్డినేటర్ శ్రీ గంటా వినయ్ పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏడవల్లి కృష్ణ మాట్లాడుతూప్రధాన అంశాలువీ సపోర్ట్ రాహుల్ గాంధీ ఇన్ ఓటు చోరీయ్ ఇష్యూనినాదంరాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ %-% జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంరానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో వార్డ్ సభ్యులు, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ పోటీ చేయదలచిన అభ్యర్థుల కోసం టీపీసీసీ టాలెంట్ హంట్ ప్రోగ్రాంరానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయదలచిన ఆశావహులకు మార్గదర్శకాలు తెలిపారుమన ప్రియతమా నాయకులు రాహుల్ గాంధీ




పోరాడుతున్న అన్నింటికి కాంగ్రెస్ పార్టీ నుండి ప్రతి ఒక్కరు కూడా పోరాడాలని ,ఓటు చోరీ విషయం లో బీజేపీ పార్టీ చేస్తున్న ఆగడాలను దొంగ ఓట్లతో పెత్తనం చేస్తున్న విషయం యావత్ భారత కి తెలుసు మన నాయకుడు రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి అన్ని పార్టీలు అండగా నిలుస్తుంది బీజేపీ కి ఇంకా కాలం దగ్గర పడింది మోదీ నీ ప్రజలందరూ కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు నీ తెలిపారుఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీస్,టీపీసీసీ నంబర్స్,యూత్ జిల్లా అధ్యక్షులు,మహిళా జిల్లా అధ్యక్షురాలు,%ంఎ/ర్% సెల్ జిల్లా అధ్యక్షులు,టౌన్ ప్రెసిడెంట్స్,,మాజీ జెడ్పీటీసీ లు,మాజీ ఎంపీటీసీ లు,మాజీ సర్పంచులు, వార్డు నంబర్స్, కార్యకర్తలు, నాయకులు భారీగా పాల్గొన్నారు

## మేము సైతం టీం ఆర్థిక సహాయం



ముదినేపల్లి మండలం పెయ్యేరుఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి
వైయస్సార్ కాలనీకి చెందిన రావూరి వెంకట్రావు భార్య రావూరి అమ్మాజీ వయస్సు సుమారు 60 సంవత్సరములు ఈమెగత కొంతకాలంగా భుజం నొప్పితో బాధపడుతూ జీవన బృతి కోసం పనులక్కీ వెళ్లలేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిసి మొవ్వా ఫణేంద్ర ఆధ్వర్యంలో టీం సభ్యులుతో చర్చించి, కొంతకాలం నుండి ఇబ్బందులు పడుతున్న విషయం టేకు కనుక చారి ద్వారా తెలుసుకున్న టువంటి మేము సైతం టీం మొవ్వ ఫణీంద్ర వారికి ఈరోజు నెలకు సరిపడా సరుకులు మరియు కొంత ఆర్థిక సహాయం అందించినటువంటి దాకరం టిడిపి సర్పంచ్ జాస్తి రాజా, ఎక్స్ జడ్పిటిసి రవీంద్ర భూపతి,ముందుకు వచ్చి మేము సైతం టీమ్ ద్వారా ఇచ్చారని, మొవ్వా ఫణింద్ర మాట్లాడుతూ పేద ప్రజలకు తమ వంతు సహాయం అందిస్తున్నామని,దాతలు కూడా తమ వంతుగా వివిధరకాలుగా తమవంతుగా స్వచ్చందంగా ముందుకు వస్తూన్నారని, పేదవారి కడుపునింపటం కోసం ప్రతిఒక్కరూ స్వచ్ఛందముగా పాల్గొని తమవంతు సహాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పాస్టర్ ఉచ్చులు విజయకుమార్ ,స్పర్జన్ రాజు,బట్టగాని ఏసుదాస్,మద్దా కోటేశ్వరరావు,బందుల విజయ సాగర్ గంజి ధర్మరాజు నాగ దాసి విజయ్ దాసరి ప్రకాష్ మరియు తదితరులు పాల్గొన్నారు

## ఆగస్టు 15న మహిళలకు పండగ రోజు

**గుంటూరు పార్లమెంట్ అంగన్వాడి మరియు డ్వాక్రా సాధికారక సంస్థ అధ్యక్షురాలు షేక్.జానీ బేగం..**



కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సు లో ఉచిత బస్సు హామీ ఆగస్టు 15న ప్రారంభించడం ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు, ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గారు,మహిళల కు ఇచ్చిన మాట నెరవేర్చు కోలేవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నారు. మహిళల భద్రతలపై కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు ప్రకటించడం మహిళలకు ఎంతో ఆనందం.అని జానీ బేగం అన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామీణ, లగ్జరీ ఎక్స్ప్రెస్ సర్వీసులలో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం అందుబాటులోకి రానుందని,మహిళలకు ఇచ్చిన దీపం శ్రీ పథకం,అదేవిధంగా ఉచిత బస్సు సౌకర్యం,డ్వాక్రా మహిళలకు రుణ వసతి, మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడం ఇలా ఇచ్చిన ప్రతి మాట కూటమి ప్రభుత్వం నెరవేరుస్తూ అభివృద్ధి ప్రభుత్వంగా ముందుకు వెళుతుందని అన్నారు.ఆగస్టు 15 నుండి ప్రారంభమయ్యే మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించు కోవాలని కూటమి ప్రభుత్వానికి మహిళలందరూ అండదండగా నిలవాలని గుంటూరు పార్లమెంట్ అంగన్వాడి మరియు డ్వాక్రా సాధికారక సంస్థ అధ్యక్షురాలు షేక్.జానీ బేగం అన్నారు.

## ఉడా ఛైర్మన్ గా డాక్టర్ సురేష్ బాబు



కుప్పం ఆగస్టు 13 /(ఎల్లో సింగం)
కుప్పం పలమనేరు మదనపల్లె అర్బన్ డెవలప్మెంట్ పీఎంకే ఉడా ఛైర్మన్ గా కుప్పం మాజీ ఎమ్మెల్యే దొరస్వామి నాయుడు కుమారుడు సురేష్ బాబు నియమితులయ్యారు. డాక్టర్ సురేష్ బాబు టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా కుప్పం కడ పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యులుగా కూడా ఉన్నారు

# రాష్ట్ర ఆక్వాకల్చర్ రంగాన్ని ప్రపంచ స్థాయిలో నిలుపుతాం

**-ఆక్వా రైతుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుంది**

**-రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధ్యక్షతన సచివాలయంలో ఆక్వాకల్చర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ తొలి సమావేశం నిర్వహణ**

**-రాష్ట్రంలోని అన్ని ఆక్వాకల్చర్ యూనిట్లు తప్పనిసరిగా రిజిస్టర్ కావాలని ఆదేశించిన మంత్రి అచ్చెన్నాయుడు**

**-రిజర్వాయర్లలో కేజ్ కల్చర్ ద్వారా 5 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి పెంపు లక్ష్యంగా ప్రణాళికలు**

**-మత్స్యరంగ అభివృద్ధి, సుస్థిరమైన ఆక్వాకల్చర్, రైతుల ఆదాయ పెంపు, దేశీయ మార్కెట్ బలోపేతం వంటి లక్ష్యాలకు తోడ్పాటు**

**-సుంకాల భారంపై సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారు**

**-చికెన్ వ్యర్థాలను చేపల చెరువులకు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తీవ్రంగా హెచ్చరించిన మంత్రి అచ్చెన్నాయుడు**

అమరావతి, ఆగస్ట్ 13: ఎల్లో సింగం ప్రతినిధి :

రాష్ట్ర ఆక్వాకల్చర్ రంగాన్నిఅంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసి, ప్రపంచ స్థాయిలో నిలుపుతామని వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమలు మరియు మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. బుధవారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర ఆక్వాకల్చర్ అభివృద్ధి సంస్థ (%ఱూఱూాణాూ%) ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం మంత్రి అధ్యక్షతన జరిగింది. రాష్ట్రంలోని మత్స్య సంపద, ఉత్పత్తి నాణ్యత, ఎగుమతి అవకాశాలు, మరియు రైతుల ఆదాయాన్ని పెంచే విధానాలపై సమగ్రంగా అధికారులతో చర్చించారు. రాష్ట్రంలో అక్వాకల్చర్ అభివృద్ధికి సంబంధించి కీలక అంశాలపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ మత్స్యశాఖలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ అనుకూల పద్ధతులు, శాస్త్రీయ విధానాల వినియోగం ద్వారా ఉత్పత్తి పెంపుతో పాటు, అంతర్జాతీయ మార్కెట్‌లో ఆంధ్రప్రదేశ్ స్థాయిని మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర మత్స్యకారులు, ఆక్వా రైతులు, పరిశ్రమకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, పర్యావరణం మరియు ప్రజారోగ్యం రక్షణ ప్రథమ కర్తవ్యమని, రైతుల సంక్షేమం, ఎగుమతుల ప్రోత్సాహం, కొత్త ఉపాధి అవకాశాల దిశగా రాష్ట్రానికి మైలురాయిగా నిలుస్తాయని మంత్రి స్పష్టం చేశారు.

**అక్వాకల్చర్ లైసెన్స్ ప్రక్రియ సరళీకరణ**

రైతులు ఇకపై %ఱూఱూాణాూ% చట్టం కింద తమ ఆక్వా చెరువులను ఆన్లైన్లో సులభంగా నమోదు చేసుకోవచ్చని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ విధానం ద్వారా లైసెన్స్ పొందే ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని అన్నారు. ప్రభుత్వ ప్రయోజన పథకాలు పొందడానికి ప్రతి అక్వాకల్చర్ రైతు తమ ప్రభుత్వ ప్రయోజన పథకాలు పొందడానికి ప్రతి అక్వాకల్చర్ రైతు తమచెరువులను సముద్ర ఆహార ఎగుమతుల నాణ్యతను, ట్రేసబిలిటీని (%ుతీఝఎఝఎఅశ్రీఙఎ%) మెరుగుపరచడంలో ఇది ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. డి-పట్టా, అసైన్, %జజీఖీూ% భూములపై చేపల పెంపకం చేస్తున్న రైతులకు %ఱూఱూాణాూ% చట్టం ప్రకారం సాగు ధ్రువీకరణ పత్రం ఇవ్వబడుతుందని తెలిపారు. దీని



ద్వారా వారు ప్రభుత్వ పథకాలు మరియు ఆర్థిక సహాయం పొందే అవకాశం కలుగుతుందని తెలియజేశారు.

**పౌల్ట్రీ వ్యర్థాల వాడకం పై నిషేధం**

కొన్ని ప్రాంతాల్లో పౌల్ట్రీ వ్యర్థాలను చేపల ఆహారంగా వాడుతున్నట్లు గుర్తించామని మంత్రి అన్నారు. ఇది ప్రజారోగ్యానికి హానికరంతో పాటు నీటి కాలుష్యం కావడంతో ఈ ప్రక్రియను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. రైతులు వెంటనే ఈ విధానాన్ని నిలిపివేయాలని ఆదేశించారు. చెరువుల యజమానులు చికెన్ వ్యర్థాలను చేపల ఆహారంగా వేసినట్లు రుజువైతే వెంటనే వారి లైసెన్స్ లను రద్దు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

**సముద్ర మరియు జలాశయ ఫిష్ కల్చర్ విధానాలకు ఆమోదం**

రాష్ట్రంలో మారికల్చర్ (%మీుతీఱఎబశ్రీబతీవ%) మరియు రిజర్వాయర్ కేజ్ కల్చర్ విధానాలకు కమిటీ ఆమోదం తెలిపింది. ప్రయోగాత్మకంగా సముద్ర తీరప్రాంతాలు మరియు జలాశయాల్లో చేపల పెంపకాన్ని ప్రోత్సహించి, మత్స్యకారులు మరియు మహిళా మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపరచడమే లక్ష్యం. అనువైన 4%-%5 ప్రాంతాలను ఎంపిక చేసిన తీరప్రాంతాల్లో సముద్ర నాచు (%వాఝు-షవవu%) సాగును ప్రోత్సహించడం ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. భవిష్యత్ లో మరింత విస్తరించేందుకు చర్యలు తీసకుంటారు.

**అమెరికా టారిఫ్ల ప్రభావం తగ్గించడానికి చర్యలు**

2025 ఆగస్టు 27 నుండి భారతీయ రొయ్య ఎగుమతులపై అమెరికా విధిస్తున్న 50% టారిఫ్‌ల ప్రభావాన్ని తగ్గించేందుకు మంత్రి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. %వీూజుణాూ% సహకారంతో దక్షిణ కొరియా, యూరోప్, యూకే, మిడిల్ ఈస్ట్, రష్యా, ఆఫ్రికా వంటి కొత్త మార్కెట్లను అన్వేషించాలని సూచించారు. యూకేతో కుదిరిన ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ (%ఖీూూ%) అవకాశాలను వినియోగించుకోవాలని అన్నారు. ఎగుమతిదారులు, ప్రాసెసర్లు విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి పెట్టాలన్నారు. ఆక్వా రైతులకు మేలు జరిగేలా అధిక సుంకాల వ్యవహారంపై సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రాన్ ప్రొడ్యూసర్స్ కోఆర్డినేషన్ కమిటీ ని కంపెనీ చట్టం కింద ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందులో %ఖీఖీూూ%లు మరియు అక్వాకల్చర్ రంగంలోని ఇతర వ్యాపారులు సభ్యులుగా ఉంటారు. దేశీయ వినియోగాన్ని పెంచడానికి ఇది %చీజుజజ% మోడల్ తరహాలో పనిచేస్తుంది. ఈ సమావేశంలో %ఱూఱూాణాూ% కో-వైస్ చైర్మన్ ఆనం వెంకట రమణా రెడ్డి, మత్స్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్, మత్స్య శాఖ కమిషనర్ రామ శంకర్ నాయిక్, ఇతర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గన్నవరంను ఎన్టీఆర్ జిల్లాలో కలపాలి : యార్లగడ్డ



విజయవాడ : ఎల్లో సింగం ప్రతినిధి :

విజయవాడకు సమీపంలో ఉన్న గన్నవరంను కృష్ణాజిల్లా నుంచి వేరుచేసి ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాలని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు విజ్ఞప్తి చేశారు. బుధవారం విజయవాడ ఇరిగేషన్ కాంపౌండ్ లోని రైతు శిక్షణ కేంద్రంలో జరిగిన జిల్లా సమీక్ష మండలి సమావేశానికి హాజరైన ఇన్చార్జి మంత్రి సత్య కుమార్ యాదవ్ జిల్లాల పునర్విభజన పేర్లు, సరిహద్దుల మార్పు కోసం ఏర్పాటు చేసిన శాసనసభ ఉప కమిటీ లో సభ్యులుగా ఉన్నందున సత్యకుమార్ కు యార్లగడ్డ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ జిల్లాల పునర్విభజన జరిగిన సమయంలో బోగోళికంగా విజయవాడ ను ఆనుకొని ఉన్న గన్నవరం మండలాన్ని మచిలీపట్నం కేంద్రంగా ఉన్న కృష్ణాజిల్లాలో కలపటం వల్ల జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు ప్రజలకి ఇబ్బందికరంగా మారిందన్నారు. జిల్లాల పునర్విభజనలో జరిగిన పొరపాట్లను సరిదిద్దేందుకు ప్రభుత్వం పూనుకున్నందున, విజయవాడ పేరుతో అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్న గన్నవరం మండలాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలపాలని, ఉంగుటూరు, బాపులపాడు మండలాలను ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేసేందుకు గల అవకాశాలను పరిశీలించాలని ఆయన కోరారు. అదేవిధంగా విజయవాడలో ఉన్న విజయవాడ రూరల్ మండలాన్ని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్లో విలీనం చేయాలని సూచించారు. ఎన్టీఆర్ పుట్టిన నిమ్మకూరు కృష్ణాజిల్లాలో ఉందని కానీ విజయవాడకు ఎన్టీఆర్ జిల్లాగా పేరు పెట్టడం సరికాదన్నారు. ప్రస్తుతం ఉన్న కృష్ణా జిల్లాకు ఎన్టీఆర్ జిల్లా గాను ఎన్టీఆర్ జిల్లాను కృష్ణాజిల్లా గాను ఈ రెండు జిల్లాల పేర్లు మార్పు చేయాలని యార్లగడ్డ ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా సమీక్షా మండలి సమావేశాలకు డిసిసి బ్యాంక్ చైర్మన్లను ఆహ్వానించాలని తద్వారా సహకార సంఘాల్లో రైతుల ఇబ్బందులను చర్చించేందుకు వీలుంటుందని యార్లగడ్డ పేర్కొన్నారు.

## క్రీడల అభివృద్ధి కొరకు మౌలిక వసతులు





ఈ రోజు షాప్ చైర్మన్ రవి నాయుడు కలిసి విజయనగరం ఎమ్మెల్యే అతిధి విజయలక్ష్మి గజపతి రాజు విజ్జి స్టేడియంను, రాజీవ్ స్టేడియంను, కోడి రామమూర్తి వ్యాయామశాలను క్షేత్ర పరిశీలన చేసి క్రీడల అభివృద్ధి కొరకు మౌలిక వసతులు, ఇంకా పెండింగ్ ప్రాజెక్టులు మంజూరు చేయు నిమిత్తము ప్రభుత్వము దృష్టిలో పెట్టి విజయనగరం జిల్లాను క్రీడల్లో ముందంజలో ఉంచుటకు కృషి చేస్తున్నాను.

# ట్రాక్టర్ నడిపి సందడి చేసిన చింతలపూడి ఎమ్మెల్యే

**-లింగపాలెం లో అన్నదాత సుఖీభవ ట్రాక్టర్ ర్యాలీ.**

**-అన్నదాతకు అండగా కూటమి పాలన అంటున్న: ఎమ్మెల్యే రోషన్ కుమార్.**

**-ధర్మాజీగూడెంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగజీవన్ విగ్రహాలకు.**

**-నివాళులర్పించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్.**

చింతలపూడి, ఎల్లో సింగం ప్రతినిధి

'అన్నదాతకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. సంక్షోభంలోనూ సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా చంద్రన్న పాలన కొనసాగుతుందని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం నిధులను మంజూరు చేయడంతో బుధవారం స్థానిక ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆధ్వర్యంలో లింగపాలెం నుండి ధర్మాజీ గూడెం వరకు లో రైతులు ట్రాక్టర్లతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.సుమారు 200 ట్రాక్టర్లతో లింగపాలెం లోని హెడ్ క్వార్టర్స్ దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహం దగ్గర నుంచి ర్యాలీ ప్రారంభించారు చంద్రన్న పవన్ అన్న నరేంద్ర మోడీ సుఖీభవ' అంటూ ట్రాక్టర్ల ర్యాలీపై హోరెత్తించారు. ఎన్నికల హామీ నిలబెట్టుకుని అన్నదాత సుఖీభవ పథకం కింద తొలివిడతగా రూ.7వేలు చొప్పున జమ చేసిన సీఎం చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ.. 'వైసీపీ పాలనలో రైతులు అడుగుడునా దగా పడ్డారు. అన్నదాతకు ఇచ్చిన మాట మేరకు సీఎం చంద్రబాబునాయుడు ధాన్యం కొనుగోలు సమయంలో 24 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. వరి, అరటి, మామిడి, మొక్కజొన్న సాగు చేసిన రైతులను ఆదుకుంటున్నాం. అన్నదాత సుఖీభవ పథకం అమలుతో రైతుల్లో పండుగ వరి, అరటి, మామిడి, మొక్కజొన్న సాగు చేసిన రైతులను ఆదుకుంటున్నాం. అన్నదాత సుఖీభవ పథకం అమలుతో రైతుల్లో పండుగవాతావరణం నెలకొంది. ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత స్త్రీ బస్సు పథకాన్ని కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతుందని మహిళలకు ఉచిత స్త్రీ బస్సు పథకాన్ని ప్రవేశపెడుతుందని తెలిపారు ఈ



కార్యక్రమంలో చింతలపూడి మాజీ ఎమ్మెల్యే తో పాటు మండల పార్టీ అధ్యక్షులు గ్రామ టిడిపి అధ్యక్షులు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ట్రాక్టర్ ర్యాలీ విజయవంతం చేసిన రైతులందరికీ పేరుపేరునా ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు

# బందరులో అదిరిపోయిన రైతు కృతజ్ఞతా ర్యాలీ

**- రైతు మోములో సంతోషం చూసేందుకు ఎంతైనా కష్టబడతాం**

**-పట్టిసీమ, పోలవరంతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తాం**

**-అన్నదాత సుఖీభవతో రైతులకు అండగా నిలుస్తున్నాం**

**-గతంలో కేంద్ర సాయాన్ని తమ ఖాతాలో వేసుకున్నారు**

**-పథకాలు నిలిపేసి, పనులు ఆపేసి రైతాంగాన్ని క్షోభపెట్టారు**

**-వ్యవసాయాన్ని పండుగ చేసి చూపిస్తామన్న మంత్రి కొల్లు రవీంద్ర**

మచిలీపట్నం, ఎల్లో సింగం ప్రతినిధి

రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండుగలా చేసి చూపించేందుకు అహర్నిశలు శ్రమించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా ప్రతి రైతుకు ఆర్థిక సాయం అందించిన నేపథ్యంలో %వా.చీ%.గొల్లపాలెం నుండి మార్కెట్ యార్డు వరకు 250పైగా ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయ క్షేత్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కి, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి పాలాభిషేకం చేశారు. రైతులకు ప్రభుత్వం చేసిన సాయానికి కృతజ్ఞత తెలిపేందుకు ముందుకొచ్చిన ప్రతి రైతుకూ ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం గతంలో అధికారంలో ఉన్నపుడు.. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కేంద్రం ఇచ్చే రూ.6 వేలకు రూ.9 వేలు కలిపి రూ.15 వేలు అందించాం. కౌలు రైతులకు కేంద్రం నుండి రూపాయి రాకపోయినా.. రాష్ట్ర ప్రభుత్వమే రూ.15 వేలు అందించాం. రూ.12,500 ఇస్తానని చెప్పిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక తూచ్, అదేమీ లేదు అంటూ మాట తప్పి మడమ తిప్పాడు. కేంద్రం నిధులతో కలిపి అంటూ దగా చేశాడు. మరోవైపు రైతు రథాలు, వ్యవసాయ పనిముట్లు అందించే పథకాలన్నింటినీ గాలికొదిలేశాడు.పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాను సస్యశ్యామలం చేయాలని, కృష్ణా డెల్టా ప్రాంతంలో సాగునీటికి, తాగునీటికి ఇబ్బందులు లేకుండా చేసేందుకు పట్టిసీమ నిర్మాణాన్ని చేపట్టాం. నాడు పట్టిసీమ దండగ, మోటార్లను ఉల్లిపాయలకు కాటా వేయాలని చెప్పిన బందరు సన్నాసి ఇప్పుడు ఈ ప్రాంతంలో సాగు చూసి ఏం సమాధానం చెబుతాడని మంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నించారు.జగన్ రెడ్డికి, వారి ముఠాకు ప్రభుత్వ కార్యాలయాలను తాకట్టు పెట్టడం, మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టడం తప్ప ఏమీ సాధ్యం కాదు. అభివృద్ధి చేయడం అంటే ఏంటో.. కూటమి ప్రభుత్వాన్ని చూసి జగన్ రెడ్డి తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా.. సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తున్నాం.ప్రజలు నమ్మి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం. రైతులకు కేంద్రం రూ.6 వేలు ఇస్తుంటే.. రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు కలిపి రూ.20 వేలు అందిస్తున్నాం. రైతుల ఖాతాల్లో రూ.3600 కోట్లు జమ చేసినందుకు సంతోషంగా ఉంది. పంట అమ్ముకునే రైతులు డబ్బులు ఎప్పుడొస్తాయా అని ఎదురు చూడకూడదనే లక్ష్యంతో.. 24 గంటల్లోనే నిధులు జమ చేస్తున్నాం. రైతు పంట అమ్ముకుని ఇంటికి వచ్చేలోగా డబ్బులు జమ చేశాం. ఇప్పటి వరకు సుమారు రూ.12 వేల కోట్ల నిధులు రైతులకు అందించామని చెప్పడానికి గర్వపడుతున్నానుమరోవైపు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేలా అడుగులు వేస్తున్నాం. కాలువల్లో పూడికలు తొలగించి రైతాంగానికి అండగా నిలుస్తున్నాం. రైతులకు ఎలాంటి ఇబ్బంది ఎదురైనా తక్షణమే పరిష్కరిస్తున్నాం. కోకో, పొగాకు, మామిడి రైతులకు అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సదుపాయం కల్పించాం.అదే సమయంలో సంక్షేమ పథకాల అమలులోనూ వెనకడుగు వేయకుండా ముందుకు వెళ్తున్నాం. 65 లక్షల మందికి పెన్షన్ల



కోసం రూ.34 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీనే లబ్ధిదారులకు అందిస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు అందిస్తున్నాం. ఉచిత గ్యాస్ పథకం ద్వారా 2 కోట్ల కనెక్షన్లు అందించాం. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి బిడ్డకీ అందించాం. రైతులకు అన్నదాత సుఖీభవ అందించాం. మరో రెండు రోజుల్లో ఉచిత బస్సు పథకాన్ని అమలు చేయబోతున్నాం. 74 శాతం బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తుంటే.. వైసీపీ నేతలు విమర్శలు చేయడం సిగ్గుచేటు. ఆటో సోదరులకు ఆర్థిక సాయం అందించబోతున్నాం. ఆటో సోదరులకు అండగా నిలిచేందుకు సీఎన్జీ, ఎలక్ట్రిక్ ఆటోలను సబ్సిడీతో అందించేలా చర్యలు తీసుకుంటాం. గత ఐదేళ్లు గుంతలు లేని రోడ్లంటూ లేవు. కానీ నేడు రోడ్లపై ఎక్కడా గుంత అనేది కనిపించకుండా చేశాం.మనం రోడ్లను పూర్తిగా ప్రక్షాళన చేస్తే.. జగన్ రెడ్డి మాత్రం ప్రతి పథకంపైన, రాళ్లపైన, చివరికి పిల్లల బుక్స్ పై కూడా ఫోటోలు వేసుకున్నాడు. పంచాయతీ కార్యాలయాలకు రంగుల పేరుతో రూ.3వేల కోట్లు వృథా చేశాడు.మూడున్నర దశాబ్దాల తర్వాత పులివెందులలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాం. ప్రజలు స్వేచ్ఛగా ఓట్లు వేసే హక్కు కల్పించాం. ఎన్నికలను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే ఎవరనేది కూడా చూడకుండా ముందస్తుగా అరెస్టు చేశాం. పరామర్శల పేరుతో పంటల్ని తొక్కించడం, మనుషుల్ని తొక్కించడం మాత్రమే జగన్ రెడ్డికి తెలుసు. కులం, మతం ప్రాంతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. కన్నుకొడితే చీకట్లో వేసేయాలని చెబుతున్న బందరు సన్నాసికి చెబుతున్నా.. నీవు కన్ను కొట్టడం కాదు.. మేం తొడగొడితే నీ పరిస్థితి ఏంటో తెలుసుకోవాలని చురకలంటించారు. ప్రజలకు మంచి చేయడం మాత్రమే మాకు తెలిసిన పని. అంతేకానీ మీలా కక్ష సాధించడాలు, కన్ను కొట్టడాలు మాకు తెలియవని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావాలి, పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలన్నది మాత్రమే మా లక్ష్యం అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అద్యక్షులు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, తెలుగు రైతు విభాగం అధ్యక్షులు, వ్యవసాయ మిషన్ ఛైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కృష్ణా జిల్లా రైతు అధ్యక్షులు గోపు సత్యన్నారాయణ, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ గోపీచంద్ గారు, ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ పిచ్చేశ్వరరావు, జనసేన మండలాధ్యక్షులు, గెద్దం రాజు, బీజేపీ మండలాధ్యక్షులు రామారావు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ పరబ్రహ్మం తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు

# పాఠశాల విద్యా వ్యవస్థ బలోపేతానికి చర్యలు: జిల్లా ఇన్చార్జి కలెక్టర్

మచిలీపట్నం, ఎల్లో సింగం ప్రతినిధి

పాఠశాల విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో పాఠశాల విద్య నిర్మాణ అంశాలుపై మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన ఒక రోజు జిల్లా స్థాయి కార్యశాల కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పాల్గొన్నారు అందించాలని సూచించారు. అన్ని రకాల వ్యాధి నిరోధక టీకాలను అందించాలని, .ఈ కార్యశాలలో డీఈవో పీవీజే రామారావు, జెడ్పి డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, సమగ్ర శిక్ష ఏపీసీ కుముదిని సింగ్, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ఠ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు బాగుంటేనే అందరం బాగుంటాం



**పార్వతీపురం ఎల్లో సింగం**

పార్వతీపురం మన్యం జిల్లా తేదీ ఆగస్టు 13, (రిపోర్టర్ ప్రభాకర్):రైతు బాగుంటేనే అందరం బాగుంటామని, అటువంటి రైతులను ఆదుకోవడం కోసం కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చిందని, ఆ దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. ఇటీవల రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు జమ అయిన సందర్భంగా పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామం నుంచి పార్వతీపురం మార్కెట్ యార్డ్ వరకు ఆనందోత్సవ ర్యాలీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా నర్సిపురం గ్రామంలో గల తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 సెంట్లు ఉన్న ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేయడం జరుగుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకు 20,000 అందించడం జరుగుతుం దన్నారు. ఇందులో భాగంగా ఇటీవల ప్రతి రైతు ఖాతాలో 7000 రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసిందని, కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకు 20,000 అందించడం జరుగుతుం దన్నారు. ఇందులో భాగంగా ఇటీవల ప్రతి రైతు ఖాతాలో 7000 రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసిందని, కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల రైతులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. కౌలు రైతులకు సైతం ఈ కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింప చేస్తుందని, త్వరలోనే కౌలు రైతులకు కేవైసీ పూర్తి చేసి ప్రతి ఒక్కరికి 20వేల రూపాయలు అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. రైతు బాగుంటేనే గ్రామం, రాష్ట్రం, దేశం బాగుంటుందని అన్నారు. అన్నం పెట్టిన రైతు బాగుండాలని మనమంతా కోరుకుందాం అన్నారు. రైతు కష్టాలు తీర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కూటమి ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రైతు కష్టాలు తీర్చడం జరుగుతుందన్నారు. ఈరోజు జరిగిన ఈ ఆనందోత్సవ ర్యాలీలో 130 ట్రాక్టర్లతో రైతుల పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పార్వతీపురం సీతానగరం, బలిజిపేట కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఐ అంటే క్యాష్ పెయిడ్ ఇమ్మీడియట్లీ పార్టీగా మారిపోయింది

**- 23 వేల మెజార్టీతో గెలిచిన ఎమ్మెల్యే పై విమర్శలు చేస్తారా**

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ వ్యాఖ్యలపై టిడిపి నాయకుల ఆగ్రహం**

**-మహాసభలకు చందాలు ఇవ్వలేదని ఎమ్మెల్యే దగ్గుపాటి పై ఆరోపణలు చేస్తారా..?**

**-త్వరలోనే సిపిఐ భూ ఆక్రమణలు, సెటిల్మెంట్ల బండారాన్ని బయటపెడుతాం**



సిపిఐ అంటే భారత కమ్యూనిస్టు పార్టీ అనే అర్థం మారిపోయిందని... ఇప్పుడు ఆ పార్టీని క్యాష్ పెయిడ్ ఇమ్మీడియట్లీగా చూస్తున్నారని అనంతపురం అర్బన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శలు చేశారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల నరసింహులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, కురువ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి కాశీ విశ్వనాథ్, టిడిపి నేత కరీం లు మీడియాతో మాట్లాడుతూ గత రెండు రోజులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ చేస్తున్న వ్యాఖ్యల మీద తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కమ్యూనిస్టు పార్టీ అంటే ఒక విలువలతో కూడిన పార్టీగా ఉండేదని. కానీ ఇప్పుడు కొందరు నాయకులు ఆ అర్థాన్ని మార్చేస్తున్నారన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా 23 వేల ఓట్ల మెజారిటీతో గెలిచిన దగ్గుపాటి ప్రసాద్ పై నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారన్నారు. మీకు ఎవరు స్క్రిప్ట్ రాసిస్తే ఇది మాట్లాడుతున్నారో.. చెప్పాలన్నారు. భూ ఆక్రమణలు, వసూళ్లు, చికెన్ షాపుల్లో కమీషన్లు అంటూ మాట్లాడుతున్నారని అయితే వీటిలో ఏ ఒక్కదానికైనా మీ వద్ద ఆధారాలు ఉన్నాయా అని నిలదీశారు. నగరంలో జరుగుతున్న మహాసభలకు చందాలు ఇవ్వలేదన్న కారణంతోనే ఎమ్మెల్యే దగ్గుపాటిపై ఇలాంటి విమర్శలు చేస్తున్నారన్నారు. అంటే మీకు డబ్బు ఇవ్వకపోతే ఎవరి మీద అయినా ఇలాంటి ఆరోపణలు చేస్తారా అంటూ ప్రశ్నించారు. సిపిఐ మహాసభలు జరిగినప్పుడు గతంలో రామకృష్ణ ఎర్రచొక్కా వేసుకొని కనిపించే వారిని.. కానీ ఇప్పుడు ఖద్దరు చొక్కాలు వేసుకొని.. ప్రభుత్వంతోపాటు ఎమ్మెల్యేల గురించి మాట్లాడటానికి వచ్చినట్టు ఉందన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ దయవల్ల గెలిచిన మీరు ఆ తర్వాత కనీసం డిపాజిట్లు కూడా తెచ్చుకోలేదన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. అస్రా ఆప్టికల్స్ పై దాడి చేసే తాళాలు వేసిన వారిని పోలీసులు అరెస్టు చేశారన్నారు. డబుల్ రిజిస్ట్రేషన్ జరిగిందా లేదా అన్నది చట్ట ప్రకారం తేలుతుందన్నారు. బుడబుక్కల వారు అంటూ ఒక కులాన్ని తక్కువ చేసి మాట్లాడుతున్నారని.. అంటే ఆ కులం మీద అంత చిన్న చూపు ఉందా అని ప్రశ్నించారు. ఎవరు డబ్బు ఇస్తే వారి వైపు మాట్లాడుతారా అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వేల మందికి పట్టాలు ఇచ్చామని చెప్పుకుంటున్న మీకు ఎన్ని ఓట్లు పడుతున్నాయో ఒకసారి తెలుసుకోవాలన్నారు. మీరు ఇలాంటి చర్యలు మానుకోకపోతే డిపాజిట్లు సంగతి పక్కన పెడితే కనీసం ఒక్క ఓటు కూడా రాదన్నారు. కొంతమంది అవుట్ డేటెడ్ పొలిటిషన్లంతా కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటిని టార్గెట్ చేశారన్నారు. నగరంలో ఆయన చేస్తున్న అభివృద్ధి మీకు కనిపించడం లేదా అంటూ నిలదీశారు. గత ఐదేళ్లలో మీరంతా ఎక్కడికి వెళ్లారని... అప్పటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గురించి ఏ రోజైనా మాట్లాడారా అంటూ నిలదీశారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మీలాంటి వారికి మాట్లాడే స్వేచ్ఛ కల్పించారని.. కానీ మా పైనే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలో సిపిఐని అడ్డం పెట్టుకొని మీ పార్టీ నాయకులు చేస్తున్న భూ అక్రమాల బండారాన్ని త్వరలోనే బయటపెడతామన్నారు. చంద్రబాబు తో పాటు మా పార్టీ ఎమ్మెల్యేల గురించి నోరు జాగ్రత్తగా పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు.

## కుప్పం రెస్కో చైర్మన్ గా కమతుమూరు ప్రతాప్

**కుప్పం ఆగస్టు 13 /(ఎల్లో సింగం**



కుప్పం గ్రామీణ విద్యుత్ సహకారక సమస్త (రెస్కో) చైర్మన్ గా కమతమూరు కు చెందిన ప్రతాప్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతోపాటు 15 మంది సభ్యులతో రెస్కో కమిటీని ఏర్పాటు చేశారు. వైస్ చైర్మన్ గా విశ్వనాథ్ సభ్యులుగా తులసీనాథ్, ఆర్ముగం, శివ, హరో హరన్, అనసూయ, బసవరాజ్, అమిర్ భాష, విజయ్ కుమార్ తదితరులకు అవకాశం దక్కింది.

## చెత్త నుండి సంపద సృష్టి కార్యక్రమం ప్రారంభం




**కుప్పం ఆగస్టు 13 /(ఎల్లో సింగం**

కుప్పం పట్టణం 11వ క్లస్టర్ పరిధిలోని మోడల్ కాలనీలో గల ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కడ తరుపున ఐటిసి, ఏ జి ఎస్ స్వచ్ఛంద సంస్థల సహకారంతో పురపాలక సంఘం కమిషనర్ శ్రీనివాసరావు స్థానిక ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త, చెత్త నుండి సంపద సృష్టి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, టిటిడి పాలకమండలి సభ్యులు వైద్యం శాంతారామ్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛ కుప్పం స్వర్ణ కుప్పంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు చెత్త నుండి సంపద సృష్టి కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. అలాగే ప్రజలు తడి చెత్తను, పొడి చెత్తను వేరు చేసి ఉంచాలని, చెత్తను పురపాలక సంఘం చెత్త వాహనాలకు అందించాలని సూచించారు. ప్రజలందరూ స్వచ్ఛ కుప్పంకు సహకరించాలని కోరుతూ చెత్తబుట్టలను పంపిణీ చేశారు. స్వచ్ఛ కుప్పం స్వర్ణ కుప్పంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు చెత్త నుండి సంపద సృష్టి కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. అలాగే ప్రజలు తడి చెత్తను, పొడి చెత్తను వేరు చేసి ఉంచాలని, చెత్తను పురపాలక సంఘం చెత్త వాహనాలకు అందించాలని సూచించారు. ప్రజలందరూ స్వచ్ఛ కుప్పంకు సహకరించాలని కోరుతూ చెత్తబుట్టలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం టిడిపి అధ్యక్షులు రాజకుమార్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, కో ఇన్చార్జి తిరుమగళ్, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, కౌన్సిలర్లు జిమ్ దాము, సోమశేఖర్, పట్టణ పురపాలక సంఘం టిడిపి అధ్యక్షులు రాజకుమార్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, కో ఇన్చార్జి తిరుమగళ్, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, కౌన్సిలర్లు జిమ్ దాము, సోమశేఖర్, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి ఆర్ముగం, యూనిట్ ఇంచార్జీలు నభి, మణి, కో ఇన్చార్జి వేలు, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగభూషణం, స్థానిక పార్టీ అధ్యక్షులు అల్లా బకాష్, ఇర్ఫాన్, కౌన్సిలర్ అభ్యర్థి నాగభూషణం, బూత్ కో ఇన్చార్జి అంజాద్, నాయకులు అస్లాం, సమీర్, ఫరూక్, టి.కె సోమశేఖర్, చిట్టిబాబు, సాహన్ తాజ్, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## నిండు గర్భిణీకి ప్రసవ వేదన..7 కిలోమీటర్లు డోలీలో తరలింపు

**రంపచోడవరం ఆగస్టు 13 (ఎల్లో సింగం ప్రతినిధి):**



అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యంలోని పలు మారుమూల గ్రామాల్లో రహదారి సౌకర్యం లేక గిరిజనులకు నేటికీ డోలి కష్టాలు తప్పడం లేదు.అనంతగిరి మండలంలోని పెదకోట పంచాయతీ పరిధి చింతలపాలెం గ్రామానికి చెందిన నిండు గర్భిణీ గెమ్మెల.జానకమ్మకు బుధవారం పురిటి నొప్పులొచ్చాయి.అయితే గ్రామానికి రహదారి సౌకర్యం లేక వాహనాలు రాలేదు.దీంతో కుటుంబీకులు గర్భిణి జానకమ్మకు చింతలపాలెం నుంచి అడవి మార్గం గుండా కొన్ని కిలోమీటర్లు నడిపించి అక్కడ నుంచి డోలికట్టి పెద్ద వాగు దాటించి 7 కిలోమీటర్లు పినకోట ఏరియా ఆసుపత్రికి మోసుకొచ్చారు.కుటుంబీకులు దేముడు మాట్లాడుతూ..స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు దాటుతూ..79వ స్వాతంత్ర్యంలోకి అడుగుపెడుతున్న కనీసం తమ గ్రామానికి రహదారి సౌకర్యం లేక తమ జీవన విధానం వర్ణన తీతమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కూటమి ప్రభుత్వంలో ఉన్న ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వర్యులు స్పందించి తమ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించి తమ యొక్క కష్టాలు తీర్చాలని వేడుకుంటున్నారు.

# 500 ట్రాక్టర్‌లతో భారీ ర్యాలీ

## వర్షాన్ని సైతం లెక్కచేయని రైతన్నలు జమాదిపేట నుండి ఎస్.కోట వరకు

- ఇచ్చిన మేనిఫెస్టివ్ హామీలు నెరవేర్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సతశాతం పూర్తి చేసిన కుటమి ప్రభుత్వం
-మాది ప్రజా సంక్షేమ ప్రభుత్వము
- అన్నదాత సుఖీభవతు రైతుల ఖాతాలలో 20000 చొప్పున జమ అయిన నగదు





శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి ఆగస్టు 13:-
అందరి కడుపు నింపే రైతన్నకు ఆర్థిక కష్టం రాకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఏడాది కరీఫ్ సీజన్ లో అన్నదాత సుఖీభవ పేరుతో నగదు రైతుల ఖాతాలలో జమ చేశారని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు బుధవారం ఎల్ కోట మండలం గోల్డ్ స్టార్ జంక్షన్ వద్ద నుండి ఎస్ కోట మండల కేంద్రంలో దేవి గుడి జంక్షన్ వరకు 500 ట్రాక్టర్ తొ రైతన్నలు అన్నదాత సుఖీభవ నిధులు జమ చేసిన సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న శృంగవరపుకోట శాసన సభ్యురాలు ట్రాక్టర్ ఎక్కి స్టీరింగ్ చేత పట్టి వాహనము నడిపి నేను కూడా రైతుబిడ్డ నే అని అనిపించుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేద్యం చేస్తూ.. రక్తంతో పంటలు పండిస్తున్న అన్నదాతకు అండగా నిలిచి, అతనికష్టంలో కొంతైనా పంచుకోవాలనే సదుద్దేశంతోనే ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అన్నదాతా సుఖీభవ పథకం ప్రవేశపెట్టారని తక్కువ వర్షాలు ఉన్నప్పటి కొన్ని ప్రాంతాలలో చెరువులు రిజర్వాయర్లు కలగళ్లలాడు తున్నాయని దేశంలో ఎక్కడా లేని విధంగా ధాన్యం సేకరణ గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగింది ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతులు ఖాతాల్లో పంట డబ్బులు జమ అవుతున్నాయని మామిడి మిర్చి పొగాకు రైతులకు గిట్టుబాటు ధం రైతులు ఖాతాల్లో పంట డబ్బులు జమ అవుతున్నాయని మామిడి మిర్చి పొగాకు రైతులకు గిట్టుబాటు ధర ˇ దక్కేలా ప్రభుత్వం చూసిందని వరదల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి రూ.300 కోట్ల రూపాయల నష్టపరిహారం అందించిందని సాగునీటి ప్రాజెక్టులు వేగంగా పూర్తి అవుతున్నాయి... రాయలసీమకు వరప్రదాయని అయినా హంద్రీనీవా సుజల స్రవంతి(%ఎచీూ%) తో పాటు పోలవరం పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరాం ప్రసాద్, దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు,గొరపల్లి రాము, గవర మరియు వెలమ కార్పొరేషన్ డైరెక్టర్లు మల్ల రామకృష్ణ, మాకిరెడ్డి శ్రీ లక్ష్మి,పీఏసీఎస్ చైర్మన్ కోళ్ల శ్రీను, డైరెక్టర్లు గొంప పోతునాయుడు, గంటుపల్లి దేముడు నాయుడు, ఇందుకూరి శ్రీనురాజు, కృష్ణ,మరియు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, రైతులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

## ప్రతి ఇంటిపై జాతీయ జెండాని ఎగురవేద్దాం





ఏలూరు జిల్లా ముదినేపల్లి ఎల్లో సింగం
ప్రతి ఇంటిపై జాతీయ జెండాని ఎగురవేద్దాం భారతదేశ ఐక్యత చాటుదాం ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ సహకారంతో హర్ ఘర్ తిరంగా అభియాన్ (ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం) ప్రచార కార్యక్రమం 3రోజుల నుండి ముదినేపల్లిలోని పైయ్యేరు ఆటోనగర్,ముదినేపల్లిలోనూ, ముస్లిం సోదరుల మసీదు ప్రాంతంలో కోటప్రోలు కృష్ణ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా బి.జే.పి.పార్టీ కార్యవర్గ సభ్యులు బి.బి.వి.నరసింహారావు, మండల అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి అధ్యక్షతన ఇంటింటికి వెళ్ళి జాతీయ జెండాలు పంచి పెట్టడం జరిగింది.ప్రతి ఇంటి పైన జాతీయ జెండా ఎగురవేయాలని,భారతదేశ ఐక్యత చాటాలని,ప్రజలందరూ జాతీయ జండా మీ మీ ఇళ్లపై ఎగుర వేయ్యాలని, కామినేని ఆధ్వర్యం లో మండలానికి జండాలు పంపించారని,అందరికి జండాలు ప్రతి ఇంటికి వెళ్లి అందిస్తున్నామని కోటప్రోలు కృష్ణ మీడియా ద్వారా తెలియపర్చారు ఈ కార్యక్రమంలో కొల్లిపర నాగరాజు,బండారు పాండురంగారావు, వత్తుమిల్లి ప్రసాద్, కొల్లిపర సాయి ఫణీంద్ర, అడుసుమిల్లి సాయి,బి.జే.పి.కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## దాసరి కార్పొరేషన్ చైర్మన్ గా పొట్నూరు రత్నాజీ ఎన్నిక

## దశాబ్దాల సేవకు దక్కిన పదవి



శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి ఆగస్టు 13 :-
శృంగవరపుకోట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో నిస్వార్థ సేవకుడు అని చెప్పుకునే ఒకరిలో పొట్నూరు రత్నాజీ అనే మాట ప్రతి ఒక్కరి నూట వినిపిస్తూనే ఉంటుంది తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి నాడు మాజీ మంత్రివర్యులు స్వర్గీయ కోళ్ల అప్పలనాయుడు,వెంట నేడు అతని కోడలు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, వెంటే ఉంటూ కోళ్ల వారి కుటుంబంలో సభ్యుడిగా చలామణి అవుతూ వస్తున్నారు నియోజకవర్గం లో పార్టీ కష్ట కాలంలో ఉన్న అధికారంలో ఉన్న కండువా మార్చనీ కార్యకర్త అనే మంచి పేరు సంపాదించుకున్న పొట్నూరు రత్నాజీ సేవలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర దాసరి కార్పొరేషన్ చైర్మన్ గా ఎంపిక చేయడం నియోజకవర్గం ప్రజలతోపాటు దాసరి కులస్తుల తో ఇతర కులాల వారు కూడా అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు

## చల్లపల్లి మండలంలో కోమల నగర్ , నిమ్మల తోట 72 వ బూత్ నందు " సుపరిపాలనలో తొలి అడుగు "

చల్లపల్లి : ఆగస్టు :13 : ఎల్లో సింగం న్యూస్ .
చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో " సుపరిపాలనలో తొలి అడుగు " కార్యక్రమం కోమల నగర్ , నిమ్మల తోట 72 వ బూత్ నందు జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఇంటింటికి తిరిగి సూపర్ పథకాల అమలు తీరు గురించి , అన్నదాత సుఖీభవ విడుదల గురించి, చేనేత మగ్గాల వారికి ఉచిత విద్యుత్తు, సెలూన్ వారికి 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు తదితర పథకాల గురించి ప్రజలకు తెలియపరుస్తూ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగినది..ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు , క్లస్టర్ ఇంచార్జ్ మోర్ల శివ, యూనిట్ ఇంచార్జ్ పఠాన్ జిలాని , బూత్ ఇంచార్జ్ మావులూరి రామకృష్ణ, మేడికొండ రవిబాబు, వీర్ల మధు, వేములపల్లి పసి తదితరులు పాల్గొన్నారు



## కుప్పం ఏరియా హాస్పిటల్ వైస్ చైర్మన్ గా భారతీ త్రిలోక్

కుప్పం ఆగస్టు 13/(ఎల్లో సింగం
కుప్పం ఏరియా హాస్పిటల్ వైస్ చైర్మన్ గా కుప్పం మండలానికి చెందిన భారతీ త్రిలోక్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఐదు మందిని సభ్యులతో కూడిన యం రేఖ,విజయ్ కుమార్ రెడ్డి, ప్రశాంత్,మంజునాథ్ గౌడు,జి కాశీనాథ్ లను నూతన కమిటీతో ప్రభుత్వం ప్రకటించింది



# నాషా ముక్తా భారత్ ఆధ్వర్యంలో మారకద్రవ్యాల

## వినియోగంపై అవగాహన సదస్సు







**మచిలీపట్నం: ఆగస్టు :13: ఎల్లో సింగర్ న్యూస్**

నాషా ముక్తా భారత్ అభియాన్ ఏర్పడి ఐదు సంవత్సరాలు అయిన సందర్భంగా కృష్ణాజిల్లా మచిలీపట్నం లోని పద్మావతి మహిళ కళాశాలలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా మాస్ ప్లెడ్జ్ కార్యక్రమం ను నిర్వహించారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రులతో శాఖ మేరా యువభారత్ మై భారత్ కృష్ణాజిల్లా ఎక్సైజ్ శాఖ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నాషా ముక్తా భారత్ అభియాన్ ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మంగళవారం నాశముక్త భారత్ మాస్ ప్లెడ్జ్ కార్యక్రమాన్ని పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి జి గంగాధర రావు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లవైపు ముఖ్యంగా మత్తు పదార్థం వైపు మొగ్గ చూపుతున్నారని వారిని అటువైపు వెళ్ళకుండా ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని అన్నారు. 1972 అనే నెంబర్ టోల్ ఫ్రీ నెంబర్ ను ముఖ్యంగా డ్రగ్స్, గంజాయి వంటి వాటిని వినియోగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తుందని, విద్యార్థులు ఎప్పటికప్పుడు మరకద్రవ్యాల వినియోగంలో కలిగే ప్రతికూల అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా చిలకలపూడి పోలీస్ స్టేషన్ ట్రైనింగ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు చందన మాట్లాడుతూ విద్యార్థులు మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. కళాశాల దశ నుండే చెడు అలవాట్లకు, దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ పెట్టాలన్నారు. మారకద్రవ్యాలను విద్యార్థులు మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. కళాశాల దశ నుండే చెడు అలవాట్లకు, దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ పెట్టాలన్నారు. మారకద్రవ్యాలను ఉపయోగించడం వలన యువతలో ప్రతికూల పరిస్థితుల్లో ఏర్పడి బలహీన పడుతున్నారన్నారు. సిగరెట్స్ ,మందు వంటి వాటిని తీసుకుంటూ మెల్లమెల్లగా డ్రగ్స్ వైపు యువత దృష్టి పడుతుందన్నారు. వీటన్నిటికీ దూరంగా ఉండాలని సూచించారు. దూరాలవాటులు లేకుండా పని ,చదువుపై యువత దృష్టి పెట్టాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మావతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి అన్నపూర్ణ, ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపర్డెంట్ అధికారి భార్గవ్, ఎన్జీవో నేత ఆకూరి శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# అవయవదానంపై అవగాహనను పెంపొందిద్దాం....

## కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు




**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి..**

అవయవ దానంపై విస్తృతమైన అవగాహ న,ప్రోత్సహకాన్ని పెంపొ పొందించాల్సిన అవస రం ఉందని కారుణ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ జె సి రాజు అన్నా రు. ప్రపంచ అవయవ దానం సందర్భాన్ని పుర స్కరించుకొని బుధవా రం కారుణ్య ఫౌండేషన్ కార్యాలయంలో గోడప త్రికల ప్రదర్శన అవగా హన కార్యక్రమాన్ని కా రుణ్య సంస్థ కార్యదర్శి సి హెచ్ జె ప్రవీణ్ కుమా ర్ నిర్వహించారు. ఈ సందర్భంగా అవయవ దానం చేద్దాం అంటూ గోడపత్రికలను ప్రదర్శిం చారు. అనంతరం జె సి రాజు మాట్లాడుతూ సే వల అన్నింటిలోకి అవ యవదానం గొప్పదని ఒక వ్యక్తి మరణానంత రం చేసే అవయవదానం 8 మందికి పునర్జన్మ ప్రసాధిస్తుందని అన్నా రు. చనిపోయిన తరువా త మట్టిలో కలిసిపోయే కంటే అవయవదానం చేస్తే అవయవాలు దా నం చేసిన వ్యక్తి అమర జీవి అవుతారని అన్నా రు. వాటిని పొందుకున్న వారి కుటుంబంలో సం తోషాన్ని నింపుతారని అన్నారు. అవయవదా నానికి ముందుకు రావా లని అందుకు కుటుంబ సభ్యుల విశాల దృక్ప థం కూడా అవయవదా నానికి ముందుకు రావా లని అందుకు కుటుంబ సభ్యుల విశాల దృక్ప థం కూడా అవసరమని అన్నారు. రోటరీ,కారు ణ్య సంస్థల ఆధ్వర్యం లో అవయవదానం పై విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపా రు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక కార్య దర్శి సత్యం నాయుడు, కారుణ్య సభ్యులు రామకృష్ణ, పి వి ఏ మెర్సీ బాయ్, చందు, లక్ష్మీ చిన్నారావు, అశోక్ , ఆర్ ఎన్ రాజు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి నూతన డీవైఈఓ గా ఇందిరాదేవి



**తిరుపతి, ఆగస్టు 13/ఎల్లో సింగం**

రేణిగుంట మండల విద్యాశాఖాధికారిగా పనిచేస్తున్న ఇందిరాదేవి తిరుపతి డివిజన్ ఉప విద్యాశాధికారిగా పదోన్నతి పొంది బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇందిరాదేవి మాట్లాడుతూ విద్యారంగంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని,సేవలను పటిష్టంగా అమలు పరిచి విద్యారంగాభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. అనంతరం ఆమె జిల్లా విద్యాశాఖాధికారి కుమార్ ను మర్యాదపూర్వకంగా8 కలిసారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఇందిరాదేవిని పలువురు ఎంఈవో లు అధికారులు,కార్యాలయ సిబ్బంది కలసి శుభాకాంక్షలు తెలిపారు. మానవత జిల్లా కార్యదర్శి, రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి గుండ్రాజు సుకుమార్ రాజు, రిటైర్డ్ హెడ్ మాస్టర్ వేణుగోపాల్ అభినందనలు తెలిపారు

# పి ఏ సి ఎస్ చైర్మన్ సామల బాబూజీ, వైస్ చైర్మన్ రొబ్బా గణపతి కి

## ఘనంగా దుస్సలువతో సన్మానించిన....

# రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్



**రంపచోడవరం ఆగస్టు 13 (ఎల్లో సింగం ప్రతినిధి):**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నియమించిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం త్రిసభ్య కమిటీలో చైర్మన్ గా నియమితులైన సామల బాబూజీ, వైస్ చైర్మన్ గా రోబ్బ గణపతి లను రాష్ట్ర జీసీసీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఘనంగా పూలాబొకే ఇచ్చి దుస్సలువతో సన్మానించడం జరిగింది ఈ సందర్బంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మీపై నమ్మకంతో ఇచ్చిన పదవిని వమ్ము చేయకుండా ప్రజా సేవ చేయడానికి ప్రయత్నం చేయాలని ఇలాంటి పదవులు ఇంకా ఎన్నో ఎన్నెన్నో అధిరోహించాలని ప్రజా పక్షాన ఉంటూ ప్రజలకు సేవ చేయాలని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు,దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ముంచంగిపుట్టు మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, ప్రధాన కార్యదర్శి కొంతేరి జాగత్రాయ్,మాజీ మండల అధ్యక్షులు కిల్లో బలరాం,టీడీపీ సీనియర్ నాయకుడు రామమూర్తి వనభాసింగి సర్పంచ్ వనుము లక్ష్మణ్,లక్ష్మీపేట సర్పంచ్ లకే అశోక్ కుమార్,అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ,శోభకోట సర్పంచ్ పలాసి శశి భూషణం నాయుడు,క్లస్టర్ ఇంచార్జి మజ్జి చిన్ని,యూనిట్ ఇంచార్జి కామేష్ బూత్ ఇంచార్జి రామారావు మాజీ కో ఆపరేటివ్ డైరెక్టర్ టమికె నూకరాజు క్లస్టర్ ఇంచార్జి మురళి టీడీపీ యువ నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు

# 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు

## మంత్రి ఆనం కి ఆహ్వానపత్రిక



**తిరుపతి ఆగస్టు 13/ఎల్లో సింగం**

రాబోయే ఆగస్టు 15న తిరుపతి జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జరగబోయే 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, పోలీసుల వందనాన్ని స్వీకరించేందుకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భాను ప్రకాష్ రెడ్డి , మంత్రి ఆనం కి అధికారిక ఆహ్వాన పత్రికను అందజేశారు. మంత్రి ఆనం ఆహ్వానం స్వీకరిస్తూ, స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, దేశభక్తి భావాలను ప్రజల్లో మరింతగా నింపేలా ఈ వేడుకలు జరుగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ మలుపుకు అనుమతిస్తూ, రెండు వర్గాల ఆమోదంతో పనులు చేపట్టాల్సిందిగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి

## మత్స్య శాఖ అధికారులకు పలు సూచనలు





బాపట్ల, ఎల్లో సింగం ప్రతినిధి..,

బుధవారం, స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ మలుపు పరిష్కార దిశగా లైన్ డిపార్ట్మెంటుతో మరియు రైతు, మత్స్యశాఖ సంఘ సభ్యులతో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, చీరాల శాసనసభ్యులు ఎం ఎం మాలకొండయ్య, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుషార్ డ్యూటీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడుతూ రొంపేరు కాలువ నుండి వరద నీటిని సముద్రంలోని పంపేందుకు కుడి ఎడమ కాలువలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కుడి కాలువ వేటపాలెం స్ట్రైట్ కట్టుగా, ఎడమ కాలువ ఈపురుపాలెం స్ట్రైట్ కట్టుగా పిలువబడుతుందని ఆయన అన్నారు. ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ పనులు 1969,1971 దశకంలో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ అనే దానిని పొలాలలోని కాలువ నీళ్లను సముద్రంలోనికి పంపడం కోసం ఉద్దేశించబడి నిర్మించబడిందని ఆయన తెలిపారు. ఆ ఉద్దేశంతోనే పట్టా పొలాలను ల్యాండ్ ఎక్విజిషన్ ద్వారా కొనుగోలు చేసి రైతులకు డబ్బు చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు. పొలాలు ముంపుకి గురికాకుండా ఉండే ఉద్దేశంతో నిర్మించడం జరిగిందన్నారు. ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ అయినప్పటికీ అందులో మత్స్యకారులు బోట్లు రాకపోకలు చేస్తు చేపలు పట్టుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. కొంతమంది రైతులు లాభాపేక్ష కొరకు రొయ్యల, చేపల సాగుకు ఉప్పునీరు, మంచినీరు కొరకు కాలువలు తవ్వగా అది మత్స్యకారులకు ఉపయోగకరంగా మారిందని ఆయన అన్నారు. అక్కడ భూములు విలువ లేకపోవడం వలన దాన్ని ఎవరు పట్టించుకోలేదని అన్నారు. ఇప్పుడు భూమి రేట్లు పెరిగినందున, ఆ ప్రాంతంలో టూరిజం పెరగటం వలన ఇప్పుడు ఈ సమస్య తలెత్తిందని ఆయన అన్నారు. స్ట్రైట్ కట్ నిర్మాణంలో రైతు యొక్క 49 సెంట్లు భూమి కొట్టుకుపోయిందని తెలిపారు. అందులో కొంత పట్టా భూమి, డీకే భూమి ఉందన్నారు. డ్రైనేజీ శాఖ వారు కాలువ వారిదని, దానిని వంపు తిప్పడానికి వీలు లేదని తెలిపారని అన్నారు. ఈపుడుపాలెం స్ట్రైట్ కట్ కాలువ పై అడవి పాలెంలోని 7 గ్రామాలు, వాడరేవులోని 6 గ్రామాలు,593 బోట్లతో 1126 మంది సొసైటీ సభ్యులు, 13 గ్రామాలు, 1303 మత్స్యకార కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నారని ఆయన తెలిపారు. ఏ విషయంలో అయినా సమస్యలు వస్తుంటాయని, వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు పోవాలని ఆయన తెలిపారు. దీనికి పరిష్కారంలో రైతులను,మత్స్యకాలను దృష్టిలో పెట్టుకొని జెట్టి నిర్మాణానికి అనుమతి ఇస్తానని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాటిఫికేషన్ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదన పంపుతా మన్నారు. మత్స్యకారులను దృష్టిలో పెట్టుకొని సమస్య పరిష్కారం కోసం రైతులకు,మత్స్యకారులకు ఇబ్బంది లేకుండా కొంతమేరకు ఈపుపాలెం స్ట్రైట్ కట్ కాలువను మలుపు తిప్పాలని ఆయన అన్నారు. కాలువను మలుపు తిప్పుటలో భూమి నష్టపోయిన రైతుకు మత్స్య శాఖ వారు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపి ల్యాండ్ కొనుగోలు చేసి రైతు ఖాతాలో డబ్బులు జమ చేయాలన్నారు. డబ్బు ఏ రోజైతే రైతు ఖాతాలో జమవుతుందో ఆరోజు నుండి కాలువ వంపుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతు ఖాతాలో డబ్బులు తర్వాత వచ్చినా పర్వాలేదని వారి సమ్మతిని తెలిపిన యెడల ఈరోజు నుండే పనులు ప్రారంభించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ వద్ద శాశ్వత పరిష్కారం కొరకు నిజాంపట్నంలో మాదిరిగా పెద్ద పెద్ద సిమెంటు దిమ్మెలను వేస్తూ, రెండు వైపులా రిటైనింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఆ రిటైనింగ్ కూడా శాస్త్రీయంగా తుఫాను గాని సునామీలను తట్టుకునే విధంగా నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ నిర్మాణానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుండి 25 కోట్ల రూపాయలు వస్తుందని మత్స్య శాఖ కమిషనర్ తెలిపినట్లు ఆయన చెప్పారు. దీనిని ముందుకు తీసుకుపోవటం జరుగుతుందని ఆయన అన్నారు. డిపిఆర్ తయారుచేసి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపుతామన్నారు. ఆ ప్రతిపాదనలను బాపట్ల, చీరాల శాసనసభ్యులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వాటిని సాధిస్తామని ఆయన చెప్పారు. వాడరేవులో చేపల జట్టి నిర్మాణం కూడా డిపిఆర్ స్థాయిలో ఉందన్నారు. అది పూర్తయితే అందుబాటులోకి వస్తుందన్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఈపురుపాలెం స్ట్రైట్ కట్టు కాలువ కొంతమేర వంపుకు కావలసిన 1.13 సెంట్లు భూమికి సంబంధించి చట్ట ప్రకారం భూమి కోల్పోతున్న రైతుకు డబ్బు చెల్లిస్తామని, డబ్బు చెల్లింపుకు జిల్లా కలెక్టర్ బాధ్యత తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం నుండి డబ్బు తెప్పించడానికి ఈరోజు నుండే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. కొంతమేర వంపు పనులు చేపట్టడానికి ఈ రోజున సమ్మతి తెలుపవలసిందిగా స్థలం కోల్పోయిన రైతుని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కోరగా, ఆ రైతు దానికి సమ్మతించినట్లు ఆయన తెలిపారు. ఈరోజు నుండి మత్స్యశాఖ పడవల రాకపోకలకు చర్యలు తీసుకోవాలని, స్థలం కొరకు ప్రతిపాదనలతో పాటు, మత్స్య శాఖ నుండి డబ్బులు రైతు ఖాతాలో జమ చేయుటకు చర్యలు తీసుకోవాలని, జట్టి నిర్మాణానికి మత్స్య శాఖ నుండి డబ్బులు రైతు ఖాతాలో జమ చేయుటకు చర్యలు తీసుకోవాలని, జట్టి నిర్మాణానికి శంకుస్థాపన చేసి జట్టి నిర్మాణం చేపట్టాలని, రిటైనింగ్ కు ప్రతిపాదనలు పంపాలని ఆయన మత్స్యశాఖ అధికారికి సూచనలు చేశారు.

ఈ సందర్భంగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ ద్వారా మత్స్యకారులు వారి జీవనోపాధిని కొనసాగించటానికి హక్కు ఉండే విధంగా ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. రైతులు కూడా ఎక్కడా ఇబ్బంది పడకుండా ఎక్కడైతే అలలు ఎక్కువగా వస్తాయో అక్కడ సముద్రంలో నేరుగా కాకుండా వంపు తీసుకొని వెళ్లే విధంగా రైతుకు డబ్బు చెల్లించి స్థలాన్ని విక్రయించాలని ఆయన అన్నారు. సముద్రంలోకి కనీసం 50 మీటర్లు వెళ్లే విధంగా సాంకేతికంగా డ్రాయింగ్ తయారు చేయాలని మత్స్య శాఖకు సూచించినట్లు ఆయన చెప్పారు. ఎవరికి ఇబ్బంది కలగకుండా, ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా సీ మౌత్ దగ్గర కొంత వెడల్పు చేయుటకు డ్రాయింగ్, డిపి ఆర్ లు తయారుచేసి శాశ్వత పరిష్కారం చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ శాశ్వత పరిష్కారంలో ఎటువంటి ప్రకృతి వైపరీత్యాలు జరిగిన మత్స్యకారుల బోట్లు దెబ్బతినకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాబోవు రోజుల్లో ఈపురు పాలెం స్ట్రైట్ కట్ సమీపంలోని డ్రైనేజీ శాఖకు సంబంధించిన రెండు ఎకరాల భూమిని తీసుకొని మత్స్యకారుల బోట్లు మరమ్మత్తులు, వలలు అల్లుకోవడానికి, బోట్లు పెట్టుకోవడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చీరాల శాసనసభ్యులు ఎం ఎం మాలకొండయ్య మాట్లాడుతూ ప్రజల మధ్య వైవిధ్యాలు, సమస్యలు రాకుండా చూడాల్సిన బాధ్యత అందరపై ఉందని ఆయన అన్నారు. ఏ ఒక వర్గానికి మంచి, మేలు చేయాలనే ఉద్దేశం లేదని ఆయన అన్నారు. ఎవరి సమస్యలను వారు వివరించారని, ఇరువర్గాలు ఒక నిర్ణయానికి రావాలని, ఎవరికి నష్టం కలకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈపురుపాలెం స్ట్రైట్ కట్ అనేది ఆనాడు రైతుల కోసం నిర్మించబడిందని ఆయన అన్నారు. మత్స్యకారులు ఆ ప్రాంతంలో నివసిస్తూ ఉండటం వలన అందులో జీవనోపాధి కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. చట్టాలు,నిబంధనల కంటే కూడా ఈ విషయంలో రెండు వర్గాల మధ్య ఇబ్బంది కలగకుండా, ఇరుపక్షాలకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ ను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుషార్ డ్యూటీ మాట్లాడుతూ, మత్స్యకారుల కోరిక మేరకు గతంలో వారిపై పెట్టిన కేసులను రద్దు చేశామని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇరువర్గాల మధ్య సమస్యను పరిష్కరించడానికి కొంత సమయం పడుతుందని, ఈ సమస్య రెండు మూడు రోజుల్లో పరిష్కారం అయ్యేది కాదని, ఇందుకు సంయమనం పాటించాలని ఆయన అన్నారు. ఏమైనా సమస్యలు ఏర్పడితే లా అండ్ ఆర్డర్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. సమస్యలు ఉంటే నేరుగా వారి దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్, మత్స్యశాఖ డిడి గాలి దేవుడు, డ్రైనేజీ ఎస్సీ మురళీకృష్ణ, సర్వే శాఖ ఏడి కనకరాజు, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ రాఘవరెడ్డి, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, బాపట్ల ఎమ్మార్వో సలీమా, చీరాల ఎమ్మార్వో గోపికృష్ణ, మత్స్య శాఖ కమిటీ సభ్యులు, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఘర్ ఘర్ తిరంగా ర్యాలీ....

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి..,

బొబ్బిలి పట్టణంలోని బొబ్బిలి బీజేపీ మాజీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ మరిశర్ల రామారావు నాయుడు ఆధ్వర్యంలో ఘర్ ఘర్ తిరంగా ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ విజయనగరం జిల్లా ఉపాధ్యక్షులు లింగాల సూర్యనారాయణ పాల్గొ న్నారు.ఈ సందర్భంగా.. మరిశర్ల రామారావు నా యుడు మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమ ర యోధుల ప్రాణత్యాగా ల ఫలితమే ఆగస్టు15 న జరగబోయే స్వాతం త్ర దినోత్సవ సంబరమ ని అన్నారు.దాని జ్ఞాప కంగా ఘర్ ఘర్ తిరంగా యాత్ర జరిపి ఈ దేశ ప్ర జలను ఉత్తేజ పరచడ మే

స్వాతంత్ర సమ ర యోధుల ప్రాణత్యాగా ల ఫలితమే ఆగస్టు15 న జరగబోయే స్వాతం త్ర దినోత్సవ సంబరమ ని అన్నారు.దాని జ్ఞాప కంగా ఘర్ ఘర్ తిరంగా యాత్ర జరిపి ఈ దేశ ప్ర జలను ఉత్తేజ పరచడ మే మా ప్రధాన ఉద్దేశం అని తెలియజేశారు. బీజేపీ నిర్వహించిన ఈ ర్యాలీలో వాసిరెడ్డి తాతాజీ,పెంట స్వామి నాయుడు, బీజేపీ కార్యకర్త మరియు జిల్లా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మాజీ సంఘచాలక్ చెలికాని కేశవ,ఉమ్మడి విజయన గరం జిల్లా హిందూ చైత న్య వేదిక అధ్యక్షురాలు నీలిమ చౌదరి,మరియు బొబ్బిలి నియోజకవర్గం ప్రజలు. దేశభక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఈకార్య క్రమాన్ని విజయవంతం చేశారు.



# ప్రజా ప్రభుత్వానికి రైతులు కృతజ్ఞతలు

ఉమ్మడి కర్నూలు జిల్లా డోన్ ఆగస్టు 13 ఎల్లో సింగం

కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, డోన్ నియోజకవర్గంలో వేలాది మంది రైతులు ట్రాక్టర్లు మరియు ఎడ్లబండ్లతో భారీ ర్యాలీని నిర్వహించారు. డోన్ పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర నుండి పట్టణ వీధుల గుండా జరిగిన ఈ ర్యాలీలో స్వయంగా ఎడ్ల బండిని తోలుకుంటూ రైతులపాటు ర్యాలీలో ఒక రైతు బాంధవుడుగా గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు, వివిధ గ్రామాల నుంచి రైతులు ఆనందంతో పాల్గొన్నారు.మార్కెట్ యార్డ్ వద్ద రైతు సంబర సభ లో భాగంగా భారీ బహిరంగ సభను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకష్ రెడ్డి మాట్లాడుతూ మన దేశానికి ఆహారం అందించే, మన పంట పొలాలను పచ్చగా ఉంచే, ఎండలోనూ వానలోనూ కష్టపడే రైతు, మీ కష్టమే ఈ భూమికి ప్రాణం, మీ చెమటతోనే మన దేశం బతుకుతోంది,అని మన కూటమి ప్రభుత్వం, రైతు కోసం కేవలం మాటలతో కాదు, చేతల్లో చూపించే కృషితో ముందుకు సాగుతోంది. ఈ రోజు మనం ఇక్కడ కలుసుకోవడానికి ముఖ్య కారణం మీ సంక్షేమం కోసం ప్రారంభించిన సూపర్ సిక్స్ ప్రణాళికలో భాగంగా అమలవుతున్న అన్నదాత సుఖీభవ పథకం గురించి మీకు తెలియజేస్తున్నాను.ఈ పథకం కింద ప్రతి రైతు కుటుంబానికి మొత్తం రూ.20,000 ఆర్థిక సహాయం అందించబడుతుంది. అందులో మొదటి విడతగా రూ.7,000 మీ బ్యాంకు ఖాతాల్లో జమ అయింది. ఇది మీ పంట సాగుకు, వ్యవసాయ అవసరాలకు తోడ్పడటమే కాకుండా, మీ కుటుంబానికి ఆర్థిక భరోసా కలిగిస్తుంది.ఈ డబ్బు మీ పంటకు విత్తనాలు కొనడానికైనా, ఎరువు లు కొనుగోలు చేయడా నికైనా, యంత్రాలు అద్దెకు తీసుకోవడా నికైనా, లేదా మీ కుటుంబ అవసరాల కోసం వినియోగించు కోవడానికైనా ఉపయో గ పడుతుంది. మన రైతు చేతిలో డబ్బు ఉంటేనే, గ్రామం పుష్టిగా ఉంటుందిబీ గ్రామం పుష్టిగా ఉంటేనే, రాష్ట్రం బలం గా ఉంటుంది.మన రైతు బలంగా ఉంటేనే మన ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. మీ కష్టం గౌరవించ బడాలని, మీ చెమటకు విలువ లభించాలనే సంకల్పంతో ఈ పథకం రూపుదిద్దుకుంది. ఈ సహాయం మీ జీవితాల్లో సంతోషపు విత్తనాలు నాటుతుందని నమ్ముతున్నానుమన రైతు సంతోషంగా ఉంటేనే గ్రామం సంతోషంగా ఉంటుందిబీ గ్రామం సంతోషంగా ఉంటేనే రాష్ట్రం వెలుగులు చూస్తుందిబీ రాష్ట్రం వెలుగులు చూస్తేనే దేశం బలపడుతుంది.రాబోయే రోజుల్లో రైతు అభివృద్ధి కోసం మరిన్ని పథకాలు, మరిన్ని సదుపాయాలు మీ ముందుకు తీసుకురానున్నాం. ఎందుకంటే మీ అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి.రైతు గెలిస్తే దేశం గెలుస్తుంది%ౌ% రైతు నవ్వితే అందరం నవ్వుతాం! అని ఎమ్మెల్యే తెలిపారు.



## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలంటూ కార్మికుల ధర్నా



రేణిగుంట ఆగస్టు 13/ఎల్లో సింగం

కార్బన్ కంపెనీ యాజమాన్యంపై ఆరోపణలు రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని కార్బన్ కర్మాగారంలో పనిచేస్తున్న కార్మికులు బుధవారం నిరసనకు దిగారు. కంపెనీ గేటు ఎదుట "సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి" అంటూ ధర్నా చేపట్టారు. కార్మికులు మాట్లాడుతూ 8 గంటల పని సమయం బదులు 12 గంటలు వత్తిడితో పనులు చేయిస్తున్నారని, మౌలిక వసతులు కూడా అందించడం లేదని, తినడానికి సరైన భోజనం కూడా ఇవ్వడం లేదని తెలిపారు. లియో లింక్ యాజమాన్యం దౌర్జన్యం పెరిగిపోతుందని, ఎవరైనా ప్రశ్నిస్తే ఐడి కార్డులు లాక్కొని ఉద్యోగంలో నుండి తొలగిస్తున్నారని, సెక్యూరిటీ సిబ్బంది ద్వారా కొట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం కర్మాగారంలో మొత్తం 1,400 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, అందరూ ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నారని కార్మికులు తెలిపారు. కార్మికుల ధర్నాతో కర్మాగారం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## రక్తదానం చేయడం ఇది 24వ సారి...

మచిలీపట్నం: ఆగస్ట్: 13: ఎల్లో సింగం న్యూస్




మచిలీపట్నం ఆంధ్రా హాస్పిటల్ లో క్యాన్సర్ పేషెంట్ మోహన్ రావుకు అత్యవస రంగా %బాంఎజు% బ్లడ్ కావాలని మన అవనిగడ్డ బ్లడ్ డోనర్స్ గ్రూపులో పోస్ట్ చేయగానే, వెంటనే స్పందించిన నిన్న రాత్రి వర్షంలో మచిలీపట్నం బ్లడ్ బ్యాంకుకు వెళ్లి అనిల్ రక్తదానం చేశారు.. రక్తదానం చేయడం ఇది 24వ సారి... ఈ సందర్భంగా పేషెంట్ బంధువులు, మన అవనిగడ్డ బ్లడ్ డోనర్స్ తరపున ధన్యవాదములు..

## అన్నదాత సుఖీభవ వేడుకలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

### అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం

బుదవారం నాయుడుపేట పిచ్చి రెడ్డి తోపు నుండి ర్యాలీ నిర్వహించారు అందరి కడుపు నింపే రైతన్నకు ఏ కష్టం రాకూడదని,శ్రమతో వాళ్లు పండించే పంటని గిట్టుబాటు ధరతో అమ్ముకోవాలని, అన్నదాతకు అండగా నిలవాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రవేశపెట్టారని సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు.బుధవారం తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని పిచ్చిరెడ్డి తోపు వినాయక స్వామి గుడి దగ్గర నుంచి పట్టణ పురవీధుల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ మీదుగా శ్రీకాళహస్తి బైపాస్ రోడ్డు ద్వారా ఏఎంసీ భవనం వరకు ట్రాక్టర్లతో అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలి జరిగింది.ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ హాజరై స్వయంగా ట్రాక్టర్ ను రైతులని ఉత్సాహపరిచారు.అనంతరం ఏఎంసీ భవనం వద్ద అన్నదాతకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం రైతు సంబర సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సూపర్ సిక్స్-సూపర్ హిట్ పథకాల్లో భాగంగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందిస్తూ రైతుల్లో ఆనందాన్ని చూశారన్నారు.పై కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం,ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, మున్సిపల్ వైస్ చైర్మన్ 786 షేక్ రఫీ,సూళ్లూరుపేట ఏఎంసీ చైర్మన్ ఆకు తోట రమేష్,జిల్లా అధికార ప్రతినిధి తిరువూరు సుధాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీరాంప్రసాద్,టిడిపి యువ నాయకులు నెలవల రాజేష్, సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పేల్లకూరు సంచి




కృష్ణయ్య, సీనియర్ నాయకులు దార్ల రాజేంద్ర,అవధానం సుధీర్, పరసరాజ,టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## మానవత్వం చాటుకున్న విశ్వామిత్ర చౌహాన్

### తెలంగాణ మహిళా ఉద్యమ నాయకురాలికి నేను సైతం అండగా..

కొత్తగూడెం, ఆగస్టు 13 (ఎల్లో సింగం ప్రతినిధి:

పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటుతూ వృక్షామిత్రుడిగానే కాకుండా సమాజ సేవలో నేను సైతం అంటూ చుంచుపల్లి మండలం హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన జయరాం తనయుడు చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాడు.కొత్తగూడెం కు చెందిన "మనం దిన పత్రిక కొత్తగూడెం ఇంచార్జ్ " జంపన్న సతీమణి అయినా తెలంగాణ విద్యార్థి,మహిళ ఉద్యమ నాయకురాలు జాడి మంజుల గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్ తన కిట్టి బ్యాగులో దాచుకున్న ప్యాకెట్ మనీ 5000 రూపాయలు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం తనవంతు ఆర్థిక సహాయంగా ఆ కుటుంబానికి ఇచ్చి మానవత్వం చాటుకున్నాడు ఇంత చిన్న వయసులో పర్యావరణ పరిరక్షణ కొరకు తన సొంత డబ్బులతో మొక్కలు కొనుగోలు చేసి మూడు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతిరోజు సమాజానికి ఉపయోగపడే వృక్ష జాతికి చెందిన మొక్కలు నాటుతూ ఎంతోమంది



ప్రముఖుల నుండి ప్రశంసలు అందుకున్న విశ్వామిత్ర చౌహాన్ సాటి వారికి సహాయం చేయాలనే గొప్ప దృక్పథం కలిగి ఉండడం పట్ల జిల్లా వాసులు శభాష్ అని కితాబు ఇస్తున్నారు హ్యాట్సాఫ్ విశ్వామిత్ర అని కొనియాడుతున్నారు

# ప్రజా సమస్యల పై నిరంతరం కృషి చేస్తున్న పులివర్తి నాని

చంద్రగిరి ఆగస్టు 13/ఎల్లో సింగం
చంద్రగిరి మండలం ఐతేపల్లి గ్రామ సచివాలయం వద్ద ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం చేపట్టిన ఎమ్మెల్యే పులివర్తి నాని ముందుగా ఐతేపల్లి సచివాలయం వద్దకు విచ్చేసిన ఎమ్మెల్యే మహిళలు కర్పూర హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసిన కూటమి ప్రభుత్వం.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరపాలనలో చంద్రగిరి మండలంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే ఐతేపల్లి గ్రామ సచివాలయం పరిధిలో సుమారు 40 పనులకు 8కోట్ల 52లక్షల 80 వేల రూపాయలతో అభివృద్ధి పనులుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది అని తెలిపిన ఎమ్మెల్యే .ఐతేపల్లి - రంగంపేట రహదారి డబుల్ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది అని తెలిపిన ఎమ్మెల్యే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐతేపల్లి గ్రామ సచివాలయం పరిధిలో మహిళలకు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపిన ఎమ్మెల్యే ఐతేపల్లి గ్రామ సచివాలయం పరిధిలో సుమారు 36 మంది మహిళలు 45 రోజుల పాటు ఉచిత టైలరింగ్ శిక్షణ పొందారు,శిక్షణ పొందిన వారికి త్వరలోనే కుట్టు మెషిన్ తో పాటు నైపుణ్య సర్టిఫికెట్ ప్రధానం చేస్తామని ప్రజలకు తెలిపిన ఎమ్మెల్యే.ఐతేపల్లి సచివాలయం పరిధిలో తల్లికి వందనం మరియు అన్నదాత సుఖీభవ పథకాలను లబ్ధిదారులకు అందించడం జరిగింది అని ఎమ్మెల్యే ఐతేపల్లి సచివాలయం పరిధిలో ఇంటి పట్టాలు మంజూరు కొరకు 180 అర్జీలు స్వీకరించినట్టు తెలిపిన ఎమ్మెల్యే ఐతేపల్లి సచివాలయంలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే గతంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఇచ్చిన అర్జీలు సుమారు 80% వరకు పరిష్కారం అయ్యాయి కొన్ని అర్జీలు కోర్టు, ఇతర పరిధిలో ఉండడం వల్ల పరిష్కారం చూపు లేదని ఎమ్మెల్యే తెలిపారు. సచివాలయం పరిధిలోని సమస్యలను త్వరలనే పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే చంద్రగిరి మండలాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తాం: చంద్రగిరి ఎమ్మెల్యే



పులివర్తి నాని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే

## భారీ వర్షాల కారణంగా ఏజెన్సీలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
## రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్

రంపచోడవరం ఆగస్టు 13 (ఎల్లో సింగం ప్రతినిధి):
బుధవారం సాయంకాలం రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ మాట్లాడుతూ మూడు రోజులపాటు భారీ వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున మారుమూల ప్రాంతాలలోని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో కాలువలు దాటవద్దని ఆయన అన్నారు. ఎవరైనా కాలువలు దాటవలసి ఉంటే పూర్తిగా కాల్వలు తగ్గిన తర్వాత కాల్వలు దాటాలని ఆయన అన్నారు. భారీ వర్షాల కారణంగా ఏజెన్సీలోని పర్యటక ప్రాంతాలు వర్షాలు తగ్గేవరకు ఎట్టి పరిస్థితిలోనూ అనుమతించబోమని ఆయన అన్నారు. మైదాన ప్రాంతాల నుండి వచ్చే పర్యటకులు వర్షాలు తగ్గేవరకు పర్యటక ప్రాంతాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని ఈవిషయాన్ని పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యటకులు గమనించగలరని ఆయన తెలిపారు. అదేవిధంగా స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో వరదలకు సంబంధించిన కట్రోలు ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా టోల్ ఫ్రీ నెంబర్లు 18004252532, 08864243561 నెంబర్లకు వరదలకు సంబంధించిన సహాయక చర్యలకు సంప్రదించగలరని ఆయన తెలిపారు.



## ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, కనీస వేతనాల సలహా మండలి చైర్మన్
### శ్రీ జనక్ ప్రసాద్ 73 వ పుట్టినరోజు

భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 13 ఎల్లో సింగం ప్రతినిధి :
ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి, నాయకులు కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి, జే వి ఆర్ ఓ సి.పి, కిష్టారం ఓ సి పి, మైన్స్, ఓపెన్ కాస్ట్,మరియు డిపార్ట్మెంట్స్ లలో కేక్ కటింగ్ చేయడం, చెట్లు నాటడం, గుడిలో అర్చన (పూజ) కార్యక్రమా లు నిర్వహించడం జరిగింది అలాగే కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ఎదురు గల జ్యోతి వృద్ధాశ్రమ, అనాధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా వక్తలు మాట్లాడు తూ సెక్రెటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ సింగరే ణిలో ఉద్యోగుల పక్షాన నిలబడి యాజమా న్యంతో మాట్లాడి ఎన్నో హక్కులను సాధించ డం జరిగింది, రానున్న రోజులలో పదవులు అధిరోహించాలని, వారు అష్టైశ్వర్యాలతో ఆయు రారోగ్యాలతో జీవించాలని కోరుతూ, వారికి పుట్టినరోజు సందర్భంగా ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా హార్దిక శుభాకాంక్ష లు తెలియజేయడమైనది, ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజు కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్



పితంబర్రావు, చిన్ని, ఐఎన్టియుసి నాయకులు ఎస్కే గౌస్,గుడివాడ సీతారామరాజు, జీదుల రాజేశ్వరరావు,గోపు కుమార్ స్వామి, చిలక రాజయ్య,ఎం.డి సత్తార్ పాష,సకినాల సమ్మయ్య, పోశం.శ్రీని వాస్,ఎం.కొమురయ్య, జానీపాష,జల్లి కిరణ్, సురేందర్,రాజశేఖర్, ఘన్ శ్యామ్, భరత్, భాను కమల్, కొప్పుల కుమార్,మోహన్, రహీం,ప్రసాద్, వేణుగోపా ల్, సవిర్,రవీందర్ కొప్పుల కుమార్, ఉద్యోగులు, కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, సానుభూతిపరు లు,తదితరులు పాల్గొన్నారులి

## ఈ నీరు తాగెదెట్లా?



భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 13 ఎల్లో సింగం ప్రతినిధి :
కార్మికుల సంక్షేమమే తమ ధ్యేయం, వారి సంక్షేమం కోసం ఎన్ని నిధులైన ఖర్చు చేస్తామని చెప్పే సింగరేణి యాజమాన్యం కార్మికులు, వారి కుటుంబాలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించలేక పోతుందా అంటే అవుననే సమాధానం వస్తుంది. ఇక్కడ ఇండ్లలో ప్యూరిఫైయర్ వాటర్ ప్లాంట్ గాని, ఇతర వాటర్ ఫిల్టర్ లను గాని వాడరు కార్మికులు. ఎందుకంటే సింగరేణి యాజమాన్యం తమకోసం స్వచ్ఛమైన నీటిని ఇస్తుందని వారికి ఉన్న నమ్మకం. కానీ ఆ నమ్మకం సన్నగిల్లుతుంది. సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలో రుద్రంపూర్ ఫిల్టర్ బెడ్ నుండి కార్మిక ప్రాంతాలైన రుద్రంపూర్, గౌతంపూర్, ధన్బాద్ ప్రాంతాల్లో నివాసముండే కార్మికులు, అధికారుల ఇళ్లకు నీటిని సరఫరా చేస్తుంటారు. ఇటీవల నీటిని టీడీఎస్ పరికరం ద్వారా పరిశీలిస్తే 973 పి.పి.ఎం ("పార్ట్స్ పర్ మిలియన్") చూపించింది. ఈ స్థాయిలో పి.పి.ఎం చూపెట్టడంతో కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఎక్కడి వేసిన చెత్త అక్కడే.. ఏరియాలో పారిశుధ్య నిర్వహణ లేమి



భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 13 ఎల్లో సింగం ప్రతినిధి :
సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పారిశుధ్య నిర్వహణ గాడి తప్పుతోంది. చెత్త రహిత ఏరియాగా తీర్చిదిద్దాల్సింది పోయి ఎక్కడ చూసినా చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయి. నిత్యం పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నప్పటికీ కేవలం అధికారులు ఉండే ఎన్ సి, ఏ టైపు, బీ టైపు క్వార్టర్స్ వరకే పనులు చేస్తున్నారని, కార్మిక ప్రాంతాల్లో పరిశుధ్యం పూర్తిగా లోపించింది. చెత్త సేకరణ కోసం ఏర్పాటు చేసిన ట్రాక్టర్, రిక్షాలు ఉన్నప్పటికీ వాడక పోవడంపై కార్మికులు ప్రశ్నిస్తున్నారు. అన్నీ ఉన్నా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వినియోగించేలా చర్యలు తీసుకుపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..

## చల్లపల్లి మండలంలో నారాయణ రావు నగర్ 67 68 బూతు నందు " సుపరిపాలనలో తొలి అడుగు '







చల్లపల్లి : ఆగస్టు 12 ఎల్లో సింగం న్యూస్:
చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో " సుపరిపాలనలో తొలి అడుగు " కార్యక్రమం నారాయణ రావు నగర్ 67 68 బూతు నందు జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల అమల తీరు, సంక్షేమ కార్యక్రమాల గురించి తెలియజేయడం జరిగినది.. ఆగస్టు 15 నుంచి " స్త్రీ శక్తి" పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నారని తెలియజేయడం జరిగినది.. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గం నాయకులు బొబ్బ గోవర్ధన్, నాగాయలంక మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు , కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు క్లస్టర్ ఇంచార్జ్ మోర్ల శివ, యూనిట్ ఇన్చార్జులు పటాన్ జిలాని, గుడివాక పుండరీకాక్షుడు , బూత్ ఇంచార్జ్ అమీన్ బేగ్ , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ ఇబ్రహీం, కోట సాయి,మేడికొండ రవిబాబు, హరీష్, భక్తుల సాయి తదితరులు పాల్గొన్నారు

# రైతు సంబరం సభ విజయవంతం - చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి



ఏలూరు ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి:
రైతు సంబరం సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేసిన చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దేశ ప్రధాని మోడీ రైతులకు భరోసానిస్తూ, అన్నము పెట్టే రైతన్నని ఆధుకోవాలనే సంకల్పముతో ప్రతి రైతుకు రైతు భరోసా పథకం ద్వారా ప్రతి రైతుకు 20,000 రూపాయలును ఉచితంగా ఇస్తూన్నందుకు,మొదటి విడుతగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏడువేలరూపాయలు అందించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ, కైకలూరు నియోజక వర్గ ఏం.ఎల్.ఏ.కామినేని శ్రీనివాస్ పిలుపుతో రైతు సంబరం సభకి నియోజక వర్గం లోని అన్ని గ్రామాలనుండి స్వచ్ఛందంగా ట్రాక్టర్లుతో ర్యాలీ నిర్వహించి,కైకలూరు మార్కెట్ యర్డ్ లో సభలో ఎన్.డి.ఏ. నాయకులు,రైతులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని,ఎమ్మెల్యే కామినేని నాలుగు మండలాల ఎన్.డీ.ఏ.కూటమి నాయకులతో కలసి ప్రధాని మోడీకి,సీఎం చంద్రబాబు నాయుడు కి,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు పాలాభిషేకం నిర్వహించి అందరికీ మంచి చేసి ప్రతిఒక్కరికి అండగా నిలబడి రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తూ, సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడానికి యేనలేని కృషిని చేస్తున్నారన్నారు అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారన్నారు,తెలుగుదేశం పార్టీ ముదినేపల్లి మండల యూవ నాయకుడైన ఆదిత్య చౌదరి ఆధ్వర్యంలో ముదినేపల్లి అన్ని గ్రామాలనుండి రైతులు, ఎన్.డీ. ఏ.నాయకులు, తెలుగుదేశం పార్టీ బొంగు రవి, కోడూరు శేషు బాబు, గుడివాడ వేణు,వైస్ డీ.సీ. చైర్మెన్ పేర్నీడు పెదబాబు, వల్లబ ?నేని శివాజీ, శ్రీహరిపురం సర్పంచ్ పరసా విశ్వేశ్వర రావు, బత్తుల రవి,జోగి రామకృష్ణ, తెలుగుదేశం కుటుంబ సభ్యులు, బి.జే.పి.పార్టీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ, జిల్లాకార్యవర్గసభ్యులు

## పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం తేదీలు ఖరారు



విజయనగరం: ఉత్తరాంధ్రుల ఇలవేల్పు విజయనగరం పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం తేదీలను దేవాదాయశాఖ ఖరారు చేసింది. ఆ వివరాలను ఆలయ ఈవో శిరీష, సిరిమాను పూజారి బంటపల్లి వెంకటరావు వెల్లడించారు. అక్టోబర్ 6న అమ్మవారి తొలేళ్ల ఉత్సవం, 7న అమ్మవారి సిరిమానోత్సవం నిర్వహించనున్నారు. 14న తెప్పోత్సవంతో జాతర ముగుస్తుంది.

## రక్తదానం ప్రాణదానం తో సమానం

**130 కోట్ల జనాభా గల భారత దేశంలో రక్తం అందక**

**చనిపోయేవారు ఉండటం మనందరికీ అవమానం**

మచిలీపట్నం ఆగస్టు :13: ఎల్లో సింగం న్యూస్



పెడన లో నివసిస్తున్న, 80 సంవత్సరాల వయస్సు గల జంగం గోవిందు, ప్రమాదవశాత్తు తుంటి ఎముక ఫ్రాక్చర్ కావడం తో, సర్జరీ కొరకు మచిలీపట్నం లో గల ప్రైవేట్ హాస్పిటల్ చేరారు. వీరికి 2 యూనిట్ %వా% పాజిటివ్ రక్తం అవసరమైనది. గోవిందు కుటుంబం సభ్యులు మన అవనిగడ్డ బ్లడ్ డోనర్స్ సంప్రదించగా, చల్లపల్లి మండలం, చల్లపల్లి కి చెందిన గుగ్గిళ్ళ రాజేష్, 11వ సారిఅనగాని నాగేశ్వరావు 7 వ సారి (వీరు ఇరువురు అయ్యప్ప స్వామి పరమ భక్తులు), రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారు. చల్లపల్లి నుండి వెంటనే మచిలీపట్నం వెళ్ళి రక్తదానం చేసివచ్చారు. కేవలం అడిగిన వెంటనే ఐదు నిమిషాల కాలవ్యవధిలోనే రక్తదాతను సిద్ధం చేసిన మన అవనిగడ్డ బ్లడ్ డోనర్స్ ను మరియు రక్తదాతలు రాజేష్ %డ% నాగేశ్వరావు లను గోవింద కుటుంబ సభ్యులు అభినందించారు...

## చింతూరు మండలం టీడీపీ పార్టీ అధ్యక్షులుగా జమాల్ ఖాన్

రంపచోడవరం ఆగస్టు 13 (ఎల్లో సింగం ప్రతినిధి):
పార్టీలో కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకి సముచిత స్థానం ఖచ్చితంగా ఉంటుందని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ ఎం శిరీష దేవి విజయ్ భాస్కర్ అన్నారు. మండలం లో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సంస్థాగత ఎన్నికలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాటాడుతూ పార్టీలో నిబద్దత, క్రమశిక్షణతో ఉండాలని కోరారు. అలాంటి కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు ప్రోత్సాహంగా ఉంటుందన్నారు. పార్టీలో విభేదాలు లేకుండా సక్రమంగా సాగుతూ అభివృద్ధి సంక్షేమాలను అందిపుచ్చు కోవాలని దానికి సమర్థ నాయకత్వం అవసరం అన్నారు. అనంతరం నిర్వహించిన చింతూరు మండలపార్టీ అధ్యక్షులు ఎన్నికల కార్యక్రమంలో జమాల్ ఖాన్ ని ఏకగ్రీవంగా గ్రామ, క్లస్టర్, బూత్ , మండల కార్యకర్తలు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గం పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ జమాల్ ఖాన్ ఎన్నికను ఆమోదించినట్లు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జమాల్



ఖాన్ ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగానూతనంగా ఎన్నికైన జమాల్ ఖాన్ మాటాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిల బెట్టుకుంటానని ప్రతీ కార్యకర్తకి అందుబాటులో ఉంటూ పార్టీకి మంచిపేరు తెస్తానన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు విజయ్ భాస్కర్, చింతూరు మాజీ మండలపార్టీ అధ్యక్షులు చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

విజయనగరం, 13 ఎల్లోసింగం ప్రతినిధి
మేర యువ భారత్ , ఆధ్వర్యంలో కె . ఎల్. పురం సింహగిరి పారామెడికల్ కాలేజీలో (నషా ముక్త్ భారత్ అభియాన్ ) కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మేర యువ భారత్ జిల్లా యువజన అధికారి ప్రేమ్ భరత్ కుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు బానిస కాకుండా యువత జాగ్రత్త పడాలని పిలుపునిచ్చారు. ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆర్ .రాజ్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ వలన కలిగే నష్టం మాటల్లో చెప్పలేనిది అది ఒక జీవితమే నేర్పుతుంది.ఒక్కసారి డ్రగ్స్ కు బానిస అయితే అక్కడనుండి బయటపడటం చాలా కష్టం కనుక యువత డ్రగ్స్ జోలికి వెళ్లకుండా ఉండడం కోసం ఎప్పటికప్పుడు అనేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు... ఎ. బి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎం . ఎస్. స్వరూప్ మాట్లాడుతూ పర్సనాలిటీ డెవలప్మెంట్, కెరీర్ కౌన్సిలింగ్, సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారేజెస్, పై యువత ని ఉద్దేశించి మాట్లాడటం జరిగింది.కాలేజీల్లో యువత ఉన్నత లక్ష్యం చేరుకోవడం కోసం నిరంతరం అవగాహన సదస్సులు



ఏర్పాటు చేస్తున్నామని యువత మంచి మార్గం వైపు నడవడానికి అడుగులు వేసే విధంగా ఇటువంటి కార్యక్రమలు చేపడుతున్నామని తెలియజేశారు. అదేవిధంగా పోస్టర్ ఆవిష్కరణ చెయ్యడం జరిగింది ఇంకా నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమలో శ్రీ సింహగిరి పారామెడికల్ కాలేజ్ కరస్పాండెంట్ ఎం.. ఎస్. ఎస్ .సింహగిరి పట్నాయక్ , సెట్విజ్, సూపర్డెంట్ అక్కరావు , పాండ్రంకి సంతోష్ కుమార్ , సెట్విజ్ సిబ్బంది, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సిబ్బంది , కళాశాల సిబ్బంది మరియు విధ్యార్దినీవిధ్యార్ధులు పాల్గొన్నారు.

## భారతావనికి స్ఫూర్తి... మన జాతీయ జెండా

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...
భిన్నత్వంలో ఏకత్వం కలిగిన సమస్త భారతా వనికి నిరంతరం స్ఫూర్తి నిచ్చేది మువ్వన్నెల జా తీయ జెండా నే నని కా రుణ్యసంస్థల చైర్మన్ జె సి రాజు అన్నారు. బుధ వారం నాయుడువలస గ్రామంలో కారుణ్య సం స్థ ఆధ్వర్యంలో సచివా లయ సిబ్బందితో కలిసి హర్ ఘర్ తిరంగా ర్యా లీ నిర్వహించారు.జాతీ య జెండాలనుచేతబ ట్టి ర్యాలీ నిర్వహించా రు.జాతీయ జెండాలను పంపిణీ చేశారు.ఈ సం దర్భంగా జె సి రాజు మా ట్లాడుతూ దేశంలో విభి న్న మతాలు,కులాలు భాషలు,ప్రాంతాలు, సం స్కృతులు,సంప్రదాయాలు,వేశధారణలుజాతీ య జెండాలనుచేతబ ట్టి ర్యాలీ నిర్వహించా రు.జాతీయ జెండాలను పంపిణీ చేశారు.ఈ సం దర్భంగా జె సి రాజు మా ట్లాడుతూ దేశంలో విభి న్న మతాలు,కులాలు భాషలు,ప్రాంతాలు, సం స్కృతులు,సంప్రదాయాలు,వేశధారణలు ఉన్నా అందరం భారతీయులం అనే భావనను కలిగిస్తూ జాతి సమైక్యతకు స్ఫూ



ర్తిగా నిలిచేది మువ్వన్నె ల జాతీయ జెండాలే అ ని అన్నారు.ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాల న్నారు.స్వాతంత్ర్య స్ఫూ ర్తి పొందాలన్నారు.దేశభ క్తితో స్వాతంత్రవేడుకల ను నిర్వహించుకోవాల ని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సచివాల య కార్యదర్శి రామరా జు,సంక్షేమ సహాయకు లు పి రామకృష్ణ,ఏ యె న్ ఎమ్ భవాని, మహి ళా పోలీస్ మాలతి వి ద్యార్థులు పాల్గొన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in